ప్రజాశక్తి

Vol. 2, no. 64

(Mar. 9, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 64

(Mar. 9, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 9—3—47 ఆదివారం [సంచిక 94

కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ మార్చి 11 న

మదరాసు, మార్చి [illegible]

కాంగ్రెస్ అధ్యక్షుడు మదరాసు 10 [illegible] 11 వ తేదీ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ [illegible] జరుగుతుంది. ఆరోజే ప్రకాశంగారి [illegible] తీర్మానం గూర్చి కృపలానీ సభలో [illegible] యిస్తారు.

ఇబ్బందులు తీర్చాలనడం దౌర్జన్యం చేయడంకాదు

భూస్వామి మజా తగ్గిస్తూ బిల్లు చేయండి

ప్రజా రక్షణ బిల్లుపై కౌన్సిల్‌లో చర్చ

మద్రాసు, మార్చి 8

మద్రాసు అసెంబ్లీలో అంగీకరింపబడిన మద్రాసు ప్రజారక్షణ చట్టాన్ని నేడు ప్రధాని కౌన్సిలులో ఆమోదానికి తెచ్చారు. రావుసూర్యనారాయణరావుగారు బిల్లును తీవ్రంగా ఖండిస్తూ ఇలా చెప్పారు:

"రెండువర్గాలవారితోనూ ఏర్పడ్డ జాయింట్ సెలక్టుకమిటీని ఏర్పరచివుంటే చర్చలతో నిమిత్తం లేకుండా వదలిపోయేది. ఇప్పుడు ఈ బిల్లు మార్చి 18 వ తేదీ ప్రాయి ఆమోదం పొందితీరాలి. అసెంబ్లీ 12వ గాని సమావేశంగాదు. ఇప్పుడు మేమేమన్నా సూచనలిచ్చినా బిల్లులో చేర్చడం సాధ్యంకాదు."

ప్రభుత్వపక్షంవారు ఈవిషయాన్ని గుర్తుంచుకొంటారని ప్రధాని చెప్పారు. తర్వాత సూర్యనారాయణరావుగారు తమ ఉపన్యాసం సాగించారు.

"ఇంతకాలం ఏసిద్ధాంతాల కోసం ప్రధానివనిచేశారో, వాటన్నిటికీ ఈబిల్లుద్వారా ఆయన సెలవు ఇచ్చేశారు. ఈవేళ మంత్రివర్గాలలో వున్న వారంతా ఒకనాడు పౌరస్వాతంత్ర్య హక్కులకై పోరాడినవారే. ఇంతలోనే వారిలో ఈ మార్పు ఎలా వచ్చింది? శాంతిభద్రతల యెడ ఇంత శ్రద్ధ ఎలా పుట్టింది? 1942 ఉద్యమంలో పాల్గొన్నవారితో పోల్చిచూస్తే కమ్యూనిస్టులంతా పోగుచేసినా తక్కువమంది. సమాజ దౌష్ట్యాలన్నింటినీ ఇంతకాలం ఓర్పుతో సహించిన నీద ప్రజానీకంలో చైతన్యం కలిగించి రాష్ట్రంలో వారు నూతనోద్రేకం తెచ్చిపెట్టారు. సమాజంలో నూతన చైతన్యం కలుగుతున్న దశలో కొన్ని కొన్ని దౌర్జన్యాలు జరగవచ్చు, అలా జరుగుతాయని అసలు ఉద్యమాన్నే అణిచేయడం ఉచితమా? 1942 లో ఇంతకంటె పెద్ద పోరాటం జరగలేదా? శాంతికి భంగం కలిగిస్తే దౌర్జన్యంను అరికట్టండి. దానికి ఇప్పటికున్న శాసనాలు చాలు. ఈ భయంకరమైన శాసనం చేయడం చూస్తే ప్రభుత్వంలో భయంభీతులు పుట్టినట్లు స్పష్టం అవుతూంది. న్యాయమైన కోరికలపై గాని అసంతృప్తి బీజాలు ఎవ్వరూ నాటలేరు. నాటినా అవి వృద్ధిపొందవు. ఆ అసంతృప్తి పోగొట్టాలంటే ఆ కోరికలను నెరవేర్చాలి.

రైతులవి న్యాయమైన కోరికలు

"ఆహార్య రెవిన్యూమంత్రి మాట్లాడుతూ, కౌలుదార్లు భూస్వాములకిచ్చే మక్తా విషయంలోనే తంజావూరులో తగాయిదాలు వచ్చేయని అన్నారు. బెంగాల్ ప్రభుత్వం పంటలో రెండువంతులు రైతులకు, ఒకవంతుమాత్రమే భూస్వామికి చెల్లాలంటూ ఒకబిల్లు ప్రకటించింది. గాంధీజీ దానిని ఆమోదించారు. కమతం న్యాయంగా ఎక్కువ ప్రతిఫలం రావలసివుందని బిక్కంగా ప్రతిఘటిస్తున్న రైతాంగాన్ని అణచేందుకై ఈమాదిరి బిల్లులు చేయడానికి బదులు, వారిహక్కులను అంగీకరించే ఆ మాదిరి బిల్లులు చెయ్యడం చాలా ఉచితం. ఇటువంటి శాసనాలవలన అసంతృప్తి అణగారివుంటుంది. ఎప్పుడో ఒకనాడు అది తలఎత్తుతుంది. అప్పుడుదానిని నిలపడం ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదు.

ఈ బిల్లు చాలాక్రూరం

"ఈబిల్లు దేశరక్షణ చట్టానికి నమూనా. యుద్ధకాలంనాటి పరిస్థితులు ఏమున్నాయని [illegible] ఇక్కడా అసెంబ్లీ [illegible]

లోనూ ప్రధానిచెప్పినవిషయాలు చూస్తే, అవి సాధారణ న్యాయచట్టాలకు లొంగనివిగా కనబడడంలేదు. ఇటువంటి చట్టాలూ, ఆర్డినెన్సులూ ప్రవేశపెట్టిన ఇతర రాష్ట్రాలలో వున్న పరిస్థితులు మన రాష్ట్రంలోలేవు. సమాజానికి అపకారం కలిగించే పనులు జరుగుతున్నాయని ప్రధాని చెప్పారు. తమకున్న కష్టాలను పోగొట్టమనడం సమాజానికి అపకారంకాదు. సమాజ శత్రువులు దొంగవర్తకులు. వారిని అణచేటందుకు మీరేవన్నా బిల్లుతెస్తే వంతోషిస్తాం.

"ఈ బిల్లువలన ప్రజాసేవాదర్శానికి దెబ్బ తగులుతుంది. రాష్ట్రీయ స్వాతంత్ర్యం నగుబాటు పాలవుతుంది. రౌలట్ బిల్లుని వ్యతిరేకిస్తూ రైటానరబుల్ శ్రీ శ్రీనివాసశాస్త్రి చెప్పిన మాటలు అచ్చంగా ఈ బిల్లుకు కూడ తగుతాయి. ఈ చట్టం రౌలటు చట్టంయొక్క సంగ్రహస్వరూపం తప్ప వేరు కాదు.

"ప్రతి పోలీసువానికి వారంటులేకుండా అరెస్టు చేసేటందుకధికారం యిచ్చే 13 వ క్లాజు మరీ దారుణం. దేశరక్షణచట్టంకూడ ఆ అధికారం యివ్వలేకపోయింది. జ్ఞాపకం వుంచుకోండి. ఈ చట్టం చేసిన మీమీదనే ఇది వుపయోగించబడడానికి ఎంతోకాలం పట్టదు."

మార్షల్‌లాకంటె హీనం

డాక్టరు వి. కె. జాన్ బిల్లును ఖండిస్తూ ఇలా చెప్పారు:

"ఈ బిల్లు నేటి ప్రభుత్వంమీద ప్రజలకు విశ్వాసం లేదనేదానికి సూచన. బ్రిటిషువాళ్ళలాగే మీరుకూడా పెంపుపుచ్చుకోవడం ఉచితం. ఈబిల్లు మార్షల్‌లాకంటెమాహీనం. మార్షల్‌లాలో కూడా కోర్టుఅంటూ పెడతారు. విచారణ అంటూ తతంగం నడుస్తుంది. ఈచట్టంక్రింద ఆమాత్రపు అవకాశాలుకూడా వుండవు. ప్రెస్ సెన్సార్‌షిప్ అధికారాలు ప్రెస్‌అత్యవసరం(?) కంటె మించిపోయి వున్నాయి. ఇది ఎంతో అదుర్దాతో తయారుచేసినట్లుగా కనబడుతుంది. ప్రభుత్వంతో అంగీకరించని పార్టీలతో పెద్దమనిషితరహాతో వ్యవహరించడం ఉచితం. బిల్లుక్రింద ఏర్పరచే సలహాసంఘం నిరుపయోగం. ఏమంటే దాని సలహాలను ప్రభుత్వం అంగీకరించవలసిన అవసరంలేదు. ఈబిల్లు చేయడానికి బదులు, కల్లోలాలకు కారణాలను తెలుసుకొని, వాటిని సర్దుబాటు చేయడం వుచితం. నిరుద్యోగం, పరిపక్వనిటీతాలు(?) ఎంతో కల్లోలం కలిగిస్తున్నాయి. ప్రభుత్వం వాటిని సరిదిద్దగలగాలంటే పరిశ్రమల నభివృద్ధి చేయాలి. కాని, ఈ ప్రభుత్వం పరిశ్రమలను ముఖ్యంగా వేలకొలది మందికి పనిచెప్పగల బట్టల పరిశ్రమలను నిర్మూలించడానికి పూనుకొంది. ప్రజావసర వస్తువుల వుత్పత్తిని పెంచడానికి బదులు, కోర్టుల్ని పక్కనబెట్టి తీవ్ర శిక్షావిధానం అమలుపరచడానికి పూనుకొంది."

ఏడాదిపాటు మార్షల్ లా

సాధారణ న్యాయచట్టాలను మూలకు త్రోసి ఏడాదో, రెండేళ్ళో మార్షల్‌లా అమలు జరపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూందని కె. అప్పిసాహెబ్ విమర్శించారు.

ఈ చట్టం పౌరహక్కుల్ని నిర్మూలిస్తూం[illegible]

అనుకొనే ప్రభుత్వం చేయదగిన చట్టంగాదనీ, డి. కృష్ణమూర్తిగారు అందించారు.

బిల్లు అమూల్యం అనుకొనే పత్రికా స్వాతంత్ర్యాన్ని హరిస్తూందని వి. నారాయణస్వామి నాయుడుగారు అందించారు.

పరిస్థితులు శాంతించడమే బిల్లు అవసరం నిరూపిస్తూంది

కె. నటరాజన్ రామనార్, మలబారు దుర్ఘటనలంటూ ఏకరువుపెట్టి, ఆర్డినెన్సు వచ్చాకనే పరిస్థితులు శాంతించాయనీ, అదే బిల్లుయొక్క అవసరాన్ని నిరూపిస్తూందనీ, చెప్పారు.

జనవరి 31 న ప్రధాని చెప్పిన ఘటనల వివరాలు పత్రికలపై నిషేధం లేకపోయినా ప్రకటించబడలేదనీ, ఇకా సెన్సార్‌షిప్ నిబంధనకూడా వస్తే అసలే ఏమీ తెలియదనీ శ్రీమతి మూనా హన్నమన్ అన్నారు.

కె. మాధవమీనన్ సమర్థన

[illegible] ఎంటలు కొల్లగొట్టారని చెప్పి కె. మాధవమీనన్ బిల్లు అవసరం అని చెప్పారు. కాని కొన్ని సవరణలు చేసి, పౌరహక్కులపై అక్రమణలు జరగకుండా ఆపాలి అన్నారు.

అబ్దుల్ లతీఫ్ వరుకే(?) బిల్లును ప్రతిఘటించారు.

"కాంగ్రెసువాదులు ప్రజలలో నూతనభావాలు, నూతన చైతన్యం కలిగించారు. దానిని అభినందిస్తున్నా. జమీందారులకు న్యాయంగా భూమిహక్కులేదనీ, రైతులదే హక్కనీ, కాంగ్రెసువాదులే బోధించారు. ఒకప్పుడు కాంగ్రెసువాదులు చెప్పినదానినే కమ్యూనిస్టుల నాయకత్వంక్రింద రైతాంగం అమలు జరుపబోతూంది. ప్రజలలో ఆశలు రెకెత్తించి, ఈనాడు కాంగ్రెసే నిర్బంధాలతో వారి హక్కులను నిర్మూలించాలని తలపెడుతూంది."

బిల్లుపైనిర్ణయం శుక్రవారం సాయంకాలం 5 గంటలకు వాయిదాపడింది. అప్పటికి సభ[illegible]

మంత్రివర్గ సంక్షోభం

మదరాసుకు కాంగ్రెస్ అధ్యక్షుని రాక

న్యూఢిల్లీ, మార్చి 7

మదరాసు మంత్రివర్గ సంక్షోభాన్ని విచారించి నిర్ణయ మివ్వడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మదరాసుకు మార్చి 11 న వస్తున్నారు. ఆయన కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ సమావేశం జరిపి అధికసంఖ్యాకుల అభిప్రాయ ప్రకారం నిర్ణయమిస్తారని తెలుస్తున్నది.

ఇప్పటి మంత్రివర్గం పోయేది ఖాయమని తెలుస్తున్నది. కృపలానీగారే అంతిమనిర్ణయం చేయడానికి కాకుండా కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానం మిచ్చినట్టు తెలుస్తున్నది.

పాతకాలం పోయింది; కొత్త ఎత్తులతో పెత్తనంచేయాలి

బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ కుటిలనీతి

కామన్సు సభలో భారత సమస్య చర్చ

లండన్, మార్చి 6

కామన్సుసభలో భారతసమస్యపై రెండు రోజుల చర్చ నేటితో ముగిసింది. అట్లీ ఫిబ్రవరి 20 న చేసిన ప్రకటనను పార్లమెంటు ఆమోదిస్తున్నది అన్న తీర్మానాన్ని సర్. స్టాఫర్డ్‌క్రిప్పు, ప్రతిపాదించారు. ప్రభుత్వపక్షంగా అలెగ్జాండర్, అట్లీ మొదలైనవారు మాట్లాడారు:

ఈతీర్మానానికి కన్సర్వేటివ్‌పార్టీ ఒక సవరణను ప్రతిపాదించింది. అధికారాన్ని 1948 జూన్‌నాటికి అప్పగిస్తామన్న అట్లీ ప్రకటనతో తాము ఏకీభవించడంలేదని తెలిపేందుకు ఈ సవరణను ప్రతిపాదించారు. కన్సర్వేటివుల పక్షంగా సర్. జాన్ ఆండర్సన్, బట్లర్, చర్చిల్ మైనారిటీల హక్కుల రక్షణ సాకుగా తీసుకొని అధికారం అప్పగిస్తామని తేదీని నిర్ణయించడం తప్పన్నారు.

ఆఖరుకు వోటింగులో 337-185 వోట్లతో కన్సర్వేటివ్‌ల సవరణ ఓడిపోయింది. ప్రభుత్వ తీర్మానం వోటింగు తీసుకోనవసరం లేకనే నెగ్గింది.

ప్రభుత్వ సభ్యులు విప్లవం వచ్చే సూచనలకు భయపడి, రాయబారాలకు దిగామని స్పష్టంగా ప్రకటించారు.

చర్చకు సమాధానమిస్తూ [illegible] ప్రధాని అట్లీ యిలా ఉపన్యసించారు. ([illegible] గత చర్చ వివరాలన్నీ మొన్న, నిన్న [illegible] పత్రికలలో ప్రకటించాము.)

"భారతదేశ పరిస్థితులను సమగ్రంగా నేటివరకు తెలుసుకున్న సభ్యులు ప్రభుత్వ నిర్ణయాన్ని అసలే తప్పని ఖండించలేదు. మనకు భారతదేశం సంగతి, చాల కొద్దిగా తెలుసు. అదికూడా పాతకాలపు పరిజ్ఞానమే. నాకీ నవీనకాలపరిస్థితులు తెలియవు. నా పరిజ్ఞానం 18 ఏండ్లక్రిందట సైమన్ కమిషన్‌తో అంతమయింది.

"కాబట్టి భారతదేశంలో ఏది జరుగుతుందో గుడ్డిగా జోస్యం చెప్పడానికి వంకోచిస్తున్నాను. ఈ విషయంలో చర్చిల్‌తో నేను భేదిస్తున్నాను. చర్చిల్ భారతదేశ పరిజ్ఞానం 60 ఏళ్ళనాటిది. అతనికి కొన్ని దురభిప్రాయాలు యేర్పడినవి. వానిని అయన వదలకుండా గట్టిగా పట్టుకున్నాడు. పరిస్థితులెంతమారినా వానిని గమనించకుండా ఒకే

(మిగతా 12 వ పేజీలో)

పంజాబు మతకలహ వ్యాప్తి

సామరస్యానికి ప్రయత్నాలు

చాల దారుణ సంఘటనలు

అమృతసర్, మార్చి 7

ఈ సిక్కుల పుణ్యక్షేత్రంలో మును పెన్నడూ లేనంత దారుణంగా మతకలహాలు వ్యాపించాయి. బుధవారం మధ్యాహ్నం మొదలు ఈ రోజు మధ్యాహ్నంవరకు 40 మంది చనిపోయారు. 120 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

బజారులకు బజారులే నాశనమయ్యాయి నిప్పంటించడం, దోపిడీలు వీని మూలంగా రెండుకోట్ల రూపాయలకుపైగా [illegible] నష్టం జరిగింది. [illegible] మయ్యాయి. పట్టణగలే [illegible] తున్నవి. కాత్రా జైమాల్‌సింగ్ [illegible] వ్యాపార కేంద్రంలో మంటలు [illegible] ప్రజలు రక్షణకై పరుగెత్తుతున్నారు.

కత్తులు కటార్లేకాక తుపాకులు [illegible] హాళ్లలో ఉపయోగించారు. [illegible] వింకా కాందిశీకులు చేరారు. [illegible] దారుణ సంఘటనలు జరిగాయి. [illegible] చాలపార్లు కాల్చారు. ఈ కాల్పులలో [illegible] మెడికల్ కాలేజీ విద్యార్థిని చనిపోయింది.

పక్కనున్న గ్రామాలనుండి [illegible] చేయడానికి రౌడీలు వస్తున్నారు. కొందరిని పోలీసులు అరెస్టుచేశారు.

వెర్కామండీ వస్తున్న [illegible] వర్ స్టేషన్‌వద్ద ఆపి కొందరు ప్రయాణీకులపై బడ్డారు. ఈ సంఘటనలో [illegible] చనిపోయారు. హరిపుర ప్రాంతంలో [illegible] కర్మాగారాలు కాల్చివేశారు.

బ్రిటిష్ సేనలు కావలా [illegible] ముస్లింలకు హిందువులు రక్షణ ఇవ్వడం, హిందువులకు ముస్లిములు రక్షణ ఇవ్వడం జరుగుతున్నది.

లాహోరులో కొంత శాంతి ప్రాయంగా [illegible] ఏర్పడింది. అన్నిప్రాంతాల్లోను శాంతి సంఘాలు ఏర్పడినవి. కొన్ని చోట్ల కర్ఫ్యూ ఉత్తరువును ధిక్కరించినందుకు పోలీసులు కాల్చారు. పోలీసులపై కూడ కాల్పులు జరిగాయి. 7 వ తేదీ ఉదయం ముగ్గురు చనిపోయారు. ఇంతవరకు చనిపోయినవారు [illegible] మంది. గాయపడ్డవారు 160 మంది.

ఇక్కడికి వస్తున్న ప్రాంటియర్ మెయిలు [illegible] దగ్గర ఆపి, ప్రయాణీకులపై కొందరు దాడిచేశారు. చాలామందికి దెబ్బలు తగిలాయి. వివరాలింకా తెలియలేదు.

శాంతి ప్రయత్నాలు

శాంతిసంఘం లాహోరులో సమావేశమై చర్చలుసాగించింది. అఖరున ఒక సంయుక్త ప్రకటనను చేసింది. ఈ హింస, దోపిడీ, కొట్లాటలవల్ల ఏ పార్టీ ఆశయం నెరవేరదని శాంతంగా ఉండవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. వివిధ మతనాయకులు ప్రజలలో శాంతి ప్రచారం చేయ నిశ్చయించారు.

బాబా ఖరక్‌సింగ్ ఇలా ప్రకటన చేశారు: "ఈ అంతర్యుద్ధం, ఖూనీలు, దోపిడీలు యెవరికీ లాభంలేదు. కేవలం భారతదేశ శత్రువులకే ఇవి ఉపయోగపడతాయి. కాబట్టి వీనిని ఆపవలెనని కోరుతున్నాను."

పంజాబులో అన్ని పార్టీల ప్రభుత్వం ఏర్పడాలని ఈయన తెలిపారు.

తాత్కాలిక ప్రభుత్వ సభ్యుడు గజన్‌ఫరాలీఖాన్ ఒక ప్రకటనచేస్తూ అంతర్యుద్ధాన్ని ఆపుచేయమని కోరారు.

"మందాతుఖాన్(?) ఇంతకుముందే ప్రభుత్వంలో మైనారిటీల తమ హక్కును న్యాయంగా తీసుకోవచ్చునని ప్రకటించారు. కాబట్టి ఆ అంశంపై తగాదా పడవలసిన వనిలేదు" అని గజన్‌ఫరాలీ అన్నాడు.

పంజాబు రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి అందరూ శాంతిస్థాపనకు పూనుకోవాలని, కాంగ్రెస్ సంఘాలన్నిటికి విజ్ఞప్తి పంపారు.

రావల్పిండి దౌర్జన్యాల విజృంభణ

రావల్పిండి, మార్చి 8

"ఈరోజు రావల్పిండిలో మతకలహాలు తీవ్రరూపం దాల్చాయి. మిలిటరీ గస్తీతిరుగుతున్నవి. ఈరెండురోజుల్లోను శాంతికి [illegible]

రాజ్యాంగ నిర్మాణసభకు

సంస్థాన ప్రజాప్రతినిధులు వెళ్లాలి

జయప్రకాశ్ నారాయణ ప్రకటన

పాట్నా, మార్చి 6

రాజ్యాంగసభ యొక్క సంస్థానాల ఉప సమితికి సంస్థానాధీశుల రాయబార సంఘానికి జరిగిన అంగీకారాన్ని గురించి సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జయప్రకాశ్ ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"వారు ఏర్పరచుకొన్న సమాధానం సక్రమమైనది కాదు. ... సంస్థానాల ప్రతినిధులలో సగంమందిని ప్రజలు ఎన్నుకోవాలని నిర్ణయం జరిగింది. ... కాంగ్రెసు నిర్ణయాలకు రాజ్యాంగ నిర్ణయ సంస్థానాల ప్రతినిధులంతా ప్రజలచే ఎన్నుకోబడి వుండాలని రెండు సంస్థలు ఎన్నోమార్లు చెప్పాయి. రాజ్యాంగసభ యొక్క విధానంలో సంస్థానాధీశులకు వారి ప్రతినిధులకు స్థానం వుండరాదు.

"మహత్తరమైన వర్గసంస్థలు కార్మిక కర్షకుల నిర్మాణయుతమైన బలం మాత్రమే సమాజంలో మార్పులు తేగలవు. ఈ బలాన్ని నిర్మాణయుతం చేసేపని సోషలిస్టుపార్టీ ఎత్తుకొంది. ఆ పనిని చేస్తూ మేము కాంగ్రెసువాదులముగా వుండగలమో, లేదో నిర్ణయించే బాధ్యత కాంగ్రెసుది."

కాంగ్రెస్ రాజీధోరణి స్వాతంత్ర్యాన్ని తీసుకురాదు

[illegible]

మిత్రులు కాలేక శత్రువులు కావద్దు.

బీహార్ ప్రజలకు గాంధీజీవిజ్ఞప్తి

పాట్నా, మార్చి 6

నేటి సాయంకాలం గాంధీజీ ప్రార్థనానంతరం ఎవరో ఒక చీటీద్వారా హోళీ సందేశం ఇవ్వమని కోరారు. దానికి సమాధానంగా గాంధీజీయీవిధంగా ఉపన్యసించారు.

"హోళీపండుగను కాపేషీలు పెంచుకొనేటందుకు ఉపయోగించవలసి ఉంది. ... హిందూ ముస్లిం లు శాంతంగా మిత్రులలాగ జీవించారు. నేను మిత్రులుగా వుండలేకపోతేమానె, శత్రుత్వం చూపుకొనకండి. హోళీ పండగలో మరల కలహాలు రేగుతాయని ముస్లిములు భయపడుతున్నారు. నౌఖలీ, తిప్పెరాలలో హిందువుల ప్రవర్తించిన భావాన్నే బీహారులో ముస్లిములు వెలువరుస్తున్నారు. అది చాల సిగ్గుచేటు. మా హిందువులకు భయపడవద్దని, భగవంతుని నమ్మండని నౌఖలీ హిందువులకు చెప్పినదే, బీహారు ముస్లిములకు చెపుతున్నాను.

"హిందువుల వందేమాతరం, జైహింద్, జై భారత్ మొదలయిన నినాదాలు ముస్లిములను భయపెడుతున్నాయి. భారత విజయం ముస్లింల అవజయంగా భావించే స్థితి వచ్చినందుకు విచారిస్తున్నాను. ...

రాజమండ్రి ప్రెస్సులలో లాకౌట్

సెలవుల సమస్యపై యజమానుల దుందగం

రాజమండ్రి, మార్చి 7

నేటి వుదయంనుండి రాజమండ్రిలోని ముద్రణాలయాలన్నీ యజమానులు మూసివేశారు. సెలవులు, జీతాల సమస్యలపై ... 140 మంది కార్మికులు వీధులలోకి నెట్టారు. ...

కాశ్మీర్ రాజకీయ ఖైదీల నిరశనవ్రతం

కొందరి స్థితి విషమించింది

కోర్కెలు తీరేవరకు నిరశనవ్రతం ఆపకూడదని ఖైదీలనిశ్చయం

శ్రీనగర్, మార్చి 7

శ్రీనగర్ జైలులోని రాజకీయ ఖైదీలు 61 మంది నిరశనవ్రతం చేస్తున్నారు. ఇది 8 వ రోజు. ముగ్గురు రాజకీయ ఖైదీల స్థితి విషమించినట్లు తెలుస్తున్నది.

నిన్న కాశ్మీర్ వైద్యశాఖ డైరెక్టర్ ఖైదీలను కలుసుకున్నారు. డాక్టర్ పట్టాభి నిరశనవ్రతం మానవలసింది. నెహ్రూ, ఆజాదులు కోరుతున్నారని ఖైదీలకు ఒక తంతిని పంపారు. అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఖైదీల కోర్కెలను అంగీకరించమని కాశ్మీర్ ప్రధానికి డాక్టర్ పట్టాభి ఒకతంతి పంపారు.

... ఖైదీల కోర్కెలు తీరేవరకు నిరశనవ్రతం సాగించాలని వారు నిర్ణయించుకున్నారు. ...

శ్రీనగర్‌లో ఖైదీల సానుభూతి తెలుపుతూ హర్తాళ్ జరిగింది.

బర్మా కమ్యూనిస్టు మహాసభ

లక్షమంది పాల్గొంటున్నారు

రంగూన్, మార్చి 7

బర్మా కమ్యూనిస్టుపార్టీ వార్షిక సమావేశం పెయు పట్టణంలో జరుగుతున్నది. లక్షమంది పార్టీసభ్యులూ, సానుభూతిపరులూ సమావేశానికి వచ్చారు.

ఈ సమావేశం నిన్న ప్రారంభమయింది. మూడురోజులు జరుగుతుంది.

రాజ్యాంగ నిర్మాణసభకు జరగబోయే ఎన్నికలను బహిష్కరించాలని ...

అంగ్‌సాన్ ప్రకటన

...

బర్మా ఖైదీల నిరశనవ్రతం

జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరల్ తొలగింపు

... మాండలే జైలులో 1100 ఖైదీలు, మగ్విలో 600, ... 700 ఖైదీలు నిరశనవ్రతం చేస్తున్నారు.

లీగు సహకారాన్ని కాంగ్రెసు కోరుతుంది

వర్కింగ్‌కమిటీ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 7

... చేస్తారని అధికారాన్ని అప్పగిస్తామని కాంగ్రెసు వ్యవధిని నిర్ణయించినందుకు ఆ తీర్మానం అభినందిస్తుందట.

ముస్లింలీగును రాజ్యాంగ సభ నిర్మాణంలో పాల్గొనవలసిందని కాంగ్రెసు విజ్ఞప్తి చేస్తుందని తెలుస్తున్నది.

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సం॥ చందా	9—0—0
వారపత్రిక	0—3—0

ప్రజా 'భక్షణ' చట్టం

(3 వ పేజీ తరువాయి)

... ఈ బిల్లును అంతటా కార్మికులు, కాంగ్రెసు ప్రముఖులు సహా వ్యతిరేకించారు. ...

లీగు వ్యతిరేకతలో అంతరార్థం

...

ప్రజాస్వామికవాదులందరి కర్తవ్యం

... కాబట్టి ఇది ప్రజాదృష్టిలో ఆటవిక శాసనం, స్వాతంత్ర్యోద్యమ దృష్టిలో ఆత్మహత్యాకరమైనది. దీనిని రద్దు చేయడానికి ఆందోళన చేయడం ప్రజాస్వామికవాదులందరి కర్తవ్యం.

ఫాసిస్టు 'ప్రజాభక్షణ' శాసనం 'లా' బుక్కులో ఎక్కింది

ప్రకాశం మంత్రివర్గం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచిపోయినా. దొంగవ్యాపారాన్ని అపడానికి అయన ఏమీ చేయలేదు. దొంగవ్యాపారం వృద్ధి పొందింది. కంట్రోలు ధరలకు ప్రజలకు వస్తువులు దొరకడమే దుర్లభమైపోయింది.

ఆదేవిధంగా రైతులకు, కౌలుదార్లకు మేలుకూర్చే జమీందారీ విధానం రద్దు చేయడానికి ప్రకాశంగారికి తీరిక లేకపోయింది. ...

ఎందుకీ తొందర

...

ప్రకాశంగారికి యూరోపియన్ సలహాదారులు

...

సామ్రాజ్యవాదులకు ప్రధాని ముడుపు

కాంగ్రెస్‌వాదుల మౌనం - లీగర్ల నామమాత్ర వ్యతిరేకత

ప్రభుత్వం పెడుతుంది. దానికి విజ్ఞప్తి చేసుకోవచ్చునని డిఫెయిన్ చేసినవారికి తెలుపుతుంది. కాబట్టి అంతా సక్రమంగానే వుందని యూరోపియన్ పెట్టుబడిదారు కాంగ్రెసు మంత్రివర్గానికి సర్టిఫికేటు ఇచ్చారు. ...

ఫాసిస్టు 'రౌడ్డు రోలరు'

...

ప్రజలంటే భయం

...

యనంతవరకే తెలియజేస్తామనీ, అన్ని కారణాలను తెలియజేస్తే వెంటనే ప్రజాశాంతికి ప్రమాదం జరుగవచ్చుననీ అంచేత తెలియజేయడానికి వీల్లేదని ప్రకాశంగారు వాదించారు. ...

కార్మికుల సమ్మెహక్కును నిషేధించే 8వ క్లాజు తొలగించాలని కామ్రేడ్ వెంకటేశ్వర్లు సవరణ తెచ్చాడు. ప్రభుత్వము నిరాకరించింది.

ఆలీబేగ్‌గారు ఇంకోసవరణను ప్రతిపాదించారు. ...

పత్రికలపై దాడి

...

ఆస్తుల ఆక్రమణ

...

పెట్టి చాకిరీ

...

ఇక తక్కిన 12 సెక్షనులు 19 ఉపనిబంధనలు 6 నిముషాలలో అంగీకరించబడినాయి.

...

లీగ్ సభ్యుల దృక్పథం

...

రౌలట్ చట్టం వంటిదే బిల్లు

...

ఫాసిస్టు శాసనం

... ప్రకాశం పంతులుగారు సామ్రాజ్యవాదులకు ముడుపు చెల్లించారు.

(మిగతా 3 వ పేజీలో)

సూర్యాపేట విద్యార్థుల అఖండ విజయం

హెడ్మాష్టరు దుండగాల ఆటకట్టు

హిందూ-ముస్లిం విద్యార్థుల ఐక్యపోరాట ఫలితం

సూర్యాపేట హైస్కూలు విద్యార్థులు ఫిబ్రవరి 15 నుండి 18 తేదీవరకు సమ్మె చేసి అఖండ విజయం సాధించారు. హిందూ-ముస్లిం విద్యార్థుల ఐక్యత ముందు అధికారులు లొంగిరాక తప్పింది కాదు. ఇప్పటి సమ్మెకు పూర్వవృత్తాంతము కొంత తెలుసుకోవడం అవసరం.

కరీంనగర్ హైస్కూలునుండి కొంత మంది విద్యార్థులను తొలగించినందుకు సూర్యాపేట విద్యార్థులు సానుభూతి సమ్మె చేశారు. హెడ్మాష్టర్ పోలీసులచే విద్యార్థులపై లాఠీచార్జి చేయించాడు. ఈ దుండగాన్ని నిరసించుతూ సూర్యాపేట విద్యార్థులు, కార్మికులు సమ్మెచేశారు. రిజర్వు పోలీసులు తిరిగి వారిపై అఘాయిత్యాలు సాగించారు. కార్మికులను పని నుండి తొలగించారు. పట్టణ ప్రజానాయకులను కొంతమందిని అరెస్టుచేశారు. సూర్యాపేట హైస్కూలు విద్యార్థులను పదముగ్గురిని స్కూలునుండి తొలగించారు.

గంజాయి - త్రాగుబోతు

[illegible]దగాడు అయిన హెడ్మాష్టరు

ఇంతేగాక హెడ్మాష్టరు పట్టి అవినీతిపరుడు. విద్యార్థులపై నిర్బంధచర్యలు జరపడమేగాక వారినుండి లంచాలు [illegible]యడం పరిపాటి. పంతుళ్ళపైన, [illegible]ప్రాపేల (ప్యూన్సు) పైన అధికారాలు చలాయించడం, వెట్టి చేయించుకోవడం మామూలు. వీటికి మరికొన్ని "సద్గుణాలు" కూడా వున్నాయి. జూదం (జవ్వ) ఆడతాడు గంజాయి తాగుతాడు. అమాయిషీపేరిట విద్యార్థుల ఇండ్లకు, పంతుళ్ళ ఇండ్లకు రాత్రిళ్ళు వెళ్ళటం. అసభ్యమైన పనులుచేయడం, [illegible]ంచే చీవాట్లుతిని రావడం ఈయన నిత్యకృత్యం.

ఈ అవమాన పరిస్థితులనుండి బైటపడటానికై విద్యార్థులు సమ్మె చేయదలిచారు. ఈ క్రింది కోర్కెలు నెరవేర్చనిచో ఫిబ్రవరి 15 నుండి సమ్మెచేస్తామని హెచ్చరించి, ఫిబ్రవరి 15 వ తేదీ నుండి సమ్మె ప్రారంభించారు

విద్యార్థుల కోర్కెలు

విద్యార్థుల కోర్కెలివి: (1) హెడ్మాష్టరును ఆ పదవినుండి తొలగించాలి. ఆయన చేసిన దుండగాలను విచారించాలి. (2) ఇదివరకు సమ్మెలో తొలగించబడిన విద్యార్థులను స్కూలులో చేర్చుకోవాలి. (3) విద్యార్థులచే నడుపబడే హోష్టలుపై నిర్బంధాలు తొలగించాలి. (4) విద్యార్థి యూనియన్‌ను గుర్తించాలి (5) సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడిన ప్రజానాయకులను విడుదలచేయాలి (6) విద్యార్థి హోష్టలు నాయకులైన ధర్మభిక్షం, అనంతరాసురావ్‌గారలను విడుదల చేయాలి. (7) విద్యార్థులపైనున్న నిర్బంధాజ్ఞలు తొలగించాలి. (8) విద్యార్థులకు అవసరమైన కిరోసిన్ మొదలైన అవసర వస్తువులు ఇప్పించాలి.

ఫిబ్రవరి 15 నుండి 18 వ వరకు సమ్మె దిగ్విజయంగా సాగింది. కాంగ్రెస్ కమ్యూనిస్టు, లీగు విద్యార్థులందరూ, హిందూ-ముస్లిం భేదాలు పాటించక సమ్మెకట్టుబడి సమ్మెను జయ[illegible]

పోలీసు అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు సమ్మెను భగ్నంచేయాలని ప్రయత్నించారు. రౌడీలకు కల్లుపోయించి విద్యార్థులపైకి పంపారు. తహసీల్ సెగేదారుని కొడుకు ఖాన్ అనేరౌడీ పికెటింగు చేస్తున్న 15 గురువిద్యార్థులను కొట్టాడు. ఇది సహించక విద్యార్థులు అతనికితగిన బుద్ధిచెప్పారు. అతడు సబిన్‌స్పెక్టర్‌తో మొత్తుకొనగా 10 మంది పోలీసులతో అతడు వచ్చి విద్యార్థులను బెదరించాడు.

సమ్మెనుభగ్నం చేయడానికి అధికారులకుట్ర

విద్యార్థినాయకులలో ఒక ముస్లిం యువకుడున్నాడు. అయన పేరు ముర్తజా అలీబేగ్. ఈయన తండ్రి ప్రభుత్వోద్యోగి. తండ్రి సమ్మెలో పాల్గొనవద్దని ఈయనపై ఎన్నోవిధాల ఒత్తిడి తెచ్చాడు. కాని అలీబేగ్ వినలేదు తుదకు ఇంటికి వెళ్ళడంకూడా మానివేశాడు. సూర్యాపేట పోలీసు యిన్‌స్పెక్టరు అలీబేగ్‌ను తన ఇంటికి తీసుకుపోయి "నీవు ముస్లిం విద్యార్థివి. నీవు ముస్లిం ప్రభుత్వాన్ని ఎదుర్కోటం పనికిరాదు" అని మత ద్వేషం పెట్టజూచాడు. అదీ లాభంలేకపోతే 2గంటలు నిర్బంధించి వదలివేశాడు

స్థానిక కాంగ్రెసువాదుల ధోరణి

స్థానిక కాంగ్రెస్‌వాదులైన ఓరుగంటి వెంకన్న, ఆర్యవైశ్య విద్యార్థులను, హాస్టల్ విద్యార్థులను సమ్మెనుంచి విరమింపజేయడానికి ప్రయత్నించాడు. డాక్టర్ శర్మకూడా సమ్మెలో పాల్గొంటే వర్నాకులర్ హాస్టలు విద్యార్థులను, హాస్టలు నుండి వెళ్ళగొడతానని బెదరించాడు. కనపర్తి నాగభద్రంగారనే మరొక కాంగ్రెసువారికూడా సమ్మెను విచ్ఛిన్నంచేయడానికి ప్రయత్నించారు. కాని వీరి ఆటలు సాగలేదు.

ప్రతిరోజూ స్కూలువద్ద పికెటింగు శాంతంగా జరిగింది. సాయంత్రము 400 మంది విద్యార్థులు "హిందూ-ముస్లిందు ఏకంగావాలి; హెడ్మాష్టరు దురంతాలు నశించాలి" అనే నినాదాలతో ఊరేగేరు. విద్యార్థులెవరూ స్కూలుకు రాకపోవడంజూచి హెడ్మాష్టరు స్కూలు మూసివేశాడు.

పై అధికారి రాక- విద్యార్థుల విజయం

నాల్గురోజులు సమ్మె జయప్రదంగా జరిగాక 19 వ తేదీన విద్యాశాఖ సదరు మొహతెమిం సూర్యాపేట వచ్చాడు. హెడ్మాష్టర్ లండగొండితనాన్ని, దుండగాలను విచారించాడు. విద్యార్థులనుండి హెడ్మాష్టరు కాజేసినవాటికి డబ్బుఇప్పించుతానని, స్కూలునుండి తొలగించిన విద్యార్థులను మళ్ళా చేర్చుకొంటామని, విద్యార్థి యూనియన్‌ను గుర్తించుతామని హెడ్మాష్టరును మాసం దినాలలో తొలగించుటకు పైఅధికారులకు రికమెండ్ చేస్తానని, విద్యార్థి నాయకులకు అభయమిచ్చాడు. తర్వాత తొలగింపబడ్డ విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొన్నారు

రౌడీల క్షమార్పణ

[illegible]

"మన గమ్యస్థానం దూరమవుతుంది"

కమ్యూనిస్టులపై నిర్బంధాలు ఆపమని హెచ్చరిక

పండిత నెహ్రూకు ఉర్దూ మహాకవి జోష్

[ఉర్దూ సాహిత్యంలో మహాకవి ఇక్బాల్ తరువాత జోష్ మలిహాబాదీది అగ్రస్థానం, విప్లవకవి (షైర్-ఎ-ఇంక్విలాబ్) అని ఆయన బిరుదు. జోష్ మలిహాబాదీ పండిత జవహర్‌లాల్ నెహ్రూకు స్నేహితుడు. మనదేశంలో కమ్యూనిస్టులపై సాగుతూన్న దాడిని గురించి ఆయన నెహ్రూకు యీ క్రింది లేఖ వ్రాశారు]

ప్రియమిత్రమా! జవహర్‌లాల్ నెహ్రూ!

నేను రాజకీయాలకు దూరంగా వుండే మనిషినని మీ రెరుగుదురు. కాని రాజకీయంగా, వైజ్ఞానికంగా మనమాతృదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యంకోసం తపించని కవిగాని, రచయితగాని మన దేశంలో ఒక్కడూ లేడు

ఈ గాఢవాంఛవల్లనే నేను మీకీఉత్తరము రాస్తున్నాను. మన స్వాతంత్ర్య సాధనతో మీకు దృఢమైన సంబంధం వుండిగాబట్టి, మీకీఉత్తరం రాస్తున్నాను.

మన ప్రధాన రాజకీయ పక్షంలోని అభ్యుదయ కాముకులకు మీరు నాయకత్వం వహిస్తున్నారు. సంపూర్ణస్వాతంత్ర్యాన్నీ, విప్లవాన్నీ, సామ్యవాదాన్నీ మీరు వాంఛిస్తున్నారు

దేశవ్యాపితంగా కమ్యూనిస్టులపైనీ, రైతు కార్మిక నాయకులపైనీ జరుగుతూన్న నిర్బంధాలు నాకు చాలా ఆందోళన కలిగించాయి.

ప్రజా ప్రభుత్వాల పాలనలో

మీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలూ నాగుతున్నప్పుడు యీ నిర్బంధాలు జరపడం, నా ఆందోళనను ద్విగుణీకృతం చేశాయి.

వారిపై నేరారోపణ చేసేందుకు సైనిక రహస్యాలను బయటపెట్టారన్నారు. వాటిని నేను చదివాను.

వారు వ్రాసినదంతా నిజమేఅయితే అటువంటి దేశభక్తులపార్టీని దేశంలోని ప్రజలందరూ అభినందించాలి అటువంటి ఉత్కృష్టకార్యం చేసినందుకు. ముఖ్యంగా మీరూ, మీ ప్రభుత్వమూ వారినభినందించాలి.

వారు రాసినది నిజం కాకపోతే, కేంద్ర సైనికాధికారులు దానిని ఖండించాలి. సైనిక కుట్రలకు సంబంధించిన యీ వార్త ప్రచురణమై యిప్పటికి సుమారు ఆరు నెలలైనప్పటికీ, అది అబద్ధమని చెప్పడానికి సైనికాధికారులు సాహసించలేదు. ఈ విషయం మీరెరిగినదే.

కాంగ్రెసు నణచడానికి

ఈ కుట్రలు కాంగ్రెసు నణచడానికి జరుగుతున్న ప్రయత్నాలనడం స్పష్టం. అయినా, కాంగ్రెసు ప్రభుత్వంలో వున్నప్పటికీ- బ్రిటిష్ సైనికాధికారులూ పోలీసులూ-ఆరు మాసాలతర్వాత మీకుగూడా తెలియకుండా (నెహ్రూ పామీదత్తుకిచ్చిన సమాధానం- సం.) కమ్యూనిస్టులమీద విరుచుకపడడం వింతగా వుంది.

పండిట్‌జీ! నన్ను క్షమించండి. ఈ దాడుల విషయమై మీరు చేసిన ప్రకటన నన్నేమి సంతృప్తి పరచలేకపోయింది. ఈ గర్హనీయమైన, చట్టవిరుద్ధ చర్యలకు కారణం ఎవరో నే నడగవచ్చునా?

కాంగ్రెసువాదులకూ కమ్యూనిస్టులకూ మధ్య గల విభేదాలను వినియోగించుకుని, బ్రిటిష్ సామ్రాజ్యవాదం మనదేశంలో తన స్థానాన్ని దిట్టపర్చుకోవడానికి ఎత్తువేస్తోందని. దీనినిబట్టి స్పష్టంగా తెలుస్తోంది కాబట్టి యీదాడి ఒక్క కమ్యూనిస్టులమీదనే కాదు; మన స్వాతంత్ర్యోద్యమము అంతటిపైనా చేసిన దాడియిది.

మద్రాసు రాష్ట్రంలో కమ్యూనిస్టులపై జరపబడిన దాడి చాలా నీచమైనది. సిగ్గులేనిపనది. దాన్ని గురించి ఆలోచిస్తే, నా కెంతో బాధ కలుగుతోంది.

ఈనాడు ప్రధానమంత్రి ప్రకాశం గారు కమ్యూనిస్టులపై చేస్తున్న ఆరోపణలు కొద్దిమాసాల క్రితమే, సరిగ్గా అదే పద్ధతిలో కాంగ్రెసువాదులపై బ్రిటిష్‌ప్రభుత్వం చేసిందన్న విషయం మీరు మరిచిపోలేదనుకుంటాను.

సామ్రాజ్యవాదుల ఆజ్ఞానుసారం నిన్న పెద్ద సోదరుణ్ణి (కాంగ్రెసు) కొట్టిన పోలీసులే, నేడుచిన్న సోదరుణ్ణి (కమ్యూనిస్టు) హతమార్చడానికి ప్రయత్నిస్తున్నారు. కానిదీన్ని ఆజ్ఞాపించిన దెవరు?

కార్మికుల్నీ, రైతుల్నీ, కమ్యూనిస్టులనూ పోలీసులు కాల్చి చంపుతోంటేయీ రక్తపాతమంతటికీ కమ్యూనిస్టులేకారణమని ప్రకాశంగారు పలుకుతూ వుండడం మాత్రం, చిత్రాతిచిత్రంగావుంది!

చేత దీపం పుచ్చుకుని దొంగతనానికి వెళ్ళేవాడు, ఎంత ధైర్యవంతుడై వుండాలి!

వీటన్నిట్నీ మీరు ఆలోచించాలని నేను ప్రార్థిస్తున్నాను.

పండిట్‌జీ! ఈవిషయాన్ని మీరు వెంటనే అదుపాజ్ఞల్లోపెట్టి యీ ప్రమాదకరమైన పద్ధతిని ఆపకపోతే, కాంగ్రెసుకు తీరనినష్టం జరుగుతుంది.

సామ్రాజ్య వాదుల కుతంత్రాలను, జాగీర్‌దార్లు, పెట్టుబడిదార్లు, అధిక లాభాల గుంజేవాళ్ళు చేస్తున్న దోపిడీని అరికట్టడానికి, కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులూ సహకరించవలసిన ఆవశ్యకత యిప్పుడు వచ్చింది.

వాగ్దానాలు చెల్లించండి

సామ్రాజ్య వాదుల పద్ధతి[illegible] తమ దుష్కృత్యాలను కప్పుకుంటూ దేశవ్యాపితంగా జరుగుతున్న ప్రజా పోరాటాలను అణచివేయడం మాని, ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను కాంగ్రెసు మంత్రివర్గాలు చెల్లించవలసిన సమయం వచ్చింది.

నేను చాలమంది కమ్యూనిస్టుల[illegible] ఎరుగుదును. వారి సభలకు [illegible]రయ్యాను. ఆదర్శవంతమైన వారి దేశభక్తిపైనీ, సామ్రాజ్యవాద వ్యతిరేకతపైనీ, విప్లవంపట్ల వారికున్న అదరణ[illegible] విశ్వాసంపైనీ, నాకు అపారమైన గౌరవముంది.

ఈ నిర్బంధ చర్యలన్నీ వారిపార్టీ ఇస్తున్న ఆదర్శ సందేశాన్ని అణచివేయలేవు.

కాంగ్రెసులో మీకున్న అగ్రస్థానాన్ని వినియోగించి, మంత్రివర్గాలనుసరిస్తున్న యీవిధానాన్ని అపుచెయ్యకపోతేసామ్రాజ్యవాదులకువ్యతిరేకంగా చేయబోయే ఐక్యపోరాటం బలహీనమవుతుంది. ఇన్నేళ్ళనుండి మీరు విసుగూ విరామంలేకుండా ఏలక్ష్యం కోసం పాటుబడుతున్నారో ఆ స్వరాజ్యాన్ని సాధించడం అలవ్యంబవగక తప్పదు.

నేనేకాదు, అభ్యుదయ కాముకులయిన చాలామంది సాహితీకారులు, యీపరిస్థితుల విషయమై చాలా ఆందోళన పడుచున్నారు.

కమ్యూనిస్టుల విధానంపట్ల మీకు కొన్ని అభిప్రాయ భేదాలున్నాయని నాకుతెలుసు. ఇవి ఒకసోదరుని వల్ల ఇంకో సోదరునికి వున్న అభిప్రాయ భేదాలు వంటివి మాత్రమే. 1946 డిసెంబరులో కమ్యూనిస్టుల గురించి నేను మీతో మాట్లాడాను. నాయెదుట కమ్యూనిస్టు నాయకులతో చర్చిస్తానని మీరు నాకు వాగ్దానంచేశారు. అందుకోసంనేను ఎదురుచూస్తున్నాను.

నానాటికి విషమిస్తున్న యీ విషాదకరమైన పరిస్థితులనుబట్టిచూస్తే మీరు కమ్యూనిస్టులను కలుసుకొనక పూర్వమే యీదాడిని అపుచేయడానికి తగినచర్య తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

లేకపోతే మన గమ్యస్థానమైన స్వాతంత్ర్యం మనకు దూరమౌతుంది.

భవదీయుడు,
జోష్ మలిహాబాదీ.

హిగ్గిన్‌బాథమ్స్‌లో 'ప్రజాశక్తి'

ప్రజాశక్తి దినపత్రికను బెజవాడ, గుంటూరు, గుడివాడ, తెనాలి, ఏలూరు, గోదావరి, సామర్లకోట, ఒంగోలు, గూడూరు, గుంతకల్, బళ్ళారి, బిడదవోలు, తిరుపతి రైల్వేస్టేషన్లలో హిగ్గింబాదమ్స్ పుస్తకశాలలో అమ్మడానికి ఏర్పాట్లుచేశాం. పాఠకులు గమనించ ప్రార్థన.

— మేనేజరు.

ప్రజలను వంచించే బూటక కమిటీ బహిష్కరణ

నల్లగొండ దురంతాలను విచారించే బూటక కమిటీకి నల్లజండాల ప్రత్యక్షం

తరతరాలుగా మధ్యయుగపు పైశాచికదౌర్జన్యాలకు దోపిడీకి గురియౌతున్న ప్రజలలో ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ చైతన్యం రగుల్కొల్పాయి. ఆత్మవిశ్వాసం ప్రబోధించాయి. దేశముఖుల, జాగీర్దారుల, వారితొత్తుల దౌర్జన్యాలను ఐక్యతతో ప్రతిఘటించేటట్లు చేశాయి.

నల్లగొండ జిల్లాలో ఈ చైతన్యం మరింత ప్రస్ఫుటంగా కన్పించింది. ప్రజలు తమకష్టాలను అనేకసార్లు ప్రభుత్వానికి తెలుపుకొన్నారు. ఆంధ్రమహాసభ,ప్రజలపై గావింపబడే దోపిడీ, దౌర్జన్యం, అన్యాయాలగురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చింది.

కాని ప్రభుత్వం ప్రజలను జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్న జాగీర్దారులను, దేశముఖులను, ఉద్యోగులను శిక్షించలేదు, సరికదా, ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీలను అణచడానికి పూనుకొంది. కార్యకర్తలను జైళ్ళలో త్రొక్కింది. దేశముఖుల రౌడీలు కొమరయ్యలాంటి వీరుని హత్యచేసినా వారిపైచర్య తీసుకోలేదు. గ్రామాలపై రిజర్వు పోలీసులను పంపి అఘాయిత్యాలు చేయించింది.

ప్రజలు ఈనిర్బంధవిధానానికిలొంగకపోతే, మిలిటరీని పంపి దాడులు గావించింది. 18 మందిని చంపింది, 1500కు పైగా జైళ్ళలో పెట్టింది. అరెస్టయిన వారిని క్రూరంగా పోలీసు అధికారులు హింసించారు. మిలిటరీ గ్రామాలపైబడి చేతికివచ్చిందల్లా దోచుకున్నారు. స్త్రీలను అవమానించారు.

ప్రభుత్వం ఎంత క్రూర దమనవిధానం అవలంబించినా ప్రజలు లొంగలేదు. సంస్థానంలోనేగాక, భారతదేశమంతటా నైజాం ప్రభుత్వ దురంతాలను ఖండించారు. నిష్పాక్షిక కమిటీనివేసి దురంతకులను శిక్షించాలని, ప్రజల కష్టాలను తీర్చాలనీ కోరారు.

ఈ ఒత్తిడికి తట్టుకోలేక ప్రభుత్వం ఒక కమిటీవేసింది. ఈ కమిటీని వేయుటలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి?

విచారణ కమిటీ ప్రకటించుటలో ఉద్దేశ్యం?

దురంతాలు చేసినవారిని శిక్షించడం గాని,ప్రజల కష్టాలను తీర్చడానికిగాని ఈ కమిటీని వేయలేదు. పైగా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు అన్యాయాలకు పూనుకోబట్టే సైన్యాలను పంపవలసి వచ్చిందని ఈ బూటకపు విచారణద్వారా ప్రభుత్వం ఋజువుచేయదలచుతుంది. అందుచేతనే న్యాయం కలగజేసే నిష్పక్షపాతుల నెవ్వరినీ ఈ కమిటీలో వేయలేదు.

ప్రభుత్వ తొత్తులతో కూడిన కమిటీ

విచారణ కమిటీ సభ్యులు ఎవరు? మాల్గుజారీ మోతెమదు (రెవిన్యూ కార్యదర్శి) అయిన సావిడ్స్ అనే ఇంగ్లీషువాడు, ఇతడే కమిటీకి అధ్యక్షుడు: మరి ఇద్దరు వకీళ్ళు. వారు: అక్బరాలీఖాన్ (బారిష్టర్), బి. రామాచారి (వకీలు). అక్బరాలీఖాన్ స్వయంగా ఒక జాగీర్దారు, ఇక రామాచారిగారివిషయం చాలా వుంది. ఈయన గురుగుంట సంస్థానానికి వకీలు. ఆ సంస్థానంలో పెత్తనం ఈయనదే అనే చెప్పవచ్చు. ఈయన హైద్రాబాద్ స్టేటుకాంగ్రెసులో వుండి ప్రభుత్వ ఏజంటుగా పనిచేసేవాడు. కాంగ్రెసు రహస్యాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలుపు తుండేవారు ప్రభుత్వానికి నమ్మినబంటు. రామాచారి విషయమై తమ కమిటీలో వేసుకొంటున్నట్లు ప్రభుత్వం కాంగ్రెసుకు తెలియపరిచింది. ఈ నియామకంపై కాంగ్రెస్ అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా కోరినది. ఆలోచించి తగు జవాబిస్తామని కాంగ్రెసు ప్రత్యుత్తరమిచ్చింది.కాంగ్రెస్ ఎలాగూ అంగీకరించదని తెలుసుకొని, రామాచారి కాంగ్రెసుకు రాజీనామా పెట్టాడు. విచారణకమిటీ సభ్యత్వాన్ని అంగీకరించాడు.

బూటకపు కమిటీని బహిష్కరించాలని ఆంధ్రమహాసభ విజ్ఞప్తి

ఇట్టి బూటకపు విచారణకమటీవల్ల కలిగే ఫలితం శూన్యమని, దానిని బహిష్కరింప వలసిందిగా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. ఆకునూరు, మాచిరెడ్డిపల్లెలలో జరిగిన దురంతాలపై వేసిన విచారణ కమిటీలు ఎలా పనిచేయలేదో, ఎలా నిష్ప్రయోజన మయ్యాయో తెలియజేశాయి. ప్రజలకు న్యాయం కలుగ చేయాలంటే క్రింద కోర్కెలను నెరవేర్చాలన్నాయి.

1. నల్లగొండ జిల్లానుండి మిలిటరీని పూర్తిగా తొలగించాలి, గ్రామాల రిజర్వు పోలీసును తొలగించాలి. 2. జైళ్ళలో ఉన్న వారినందరినీ, ప్రజలనూ, నాయకులనూ,వెంటనే విడుదలచేయాలి. ఇంక ఇతరులపైగల వారంట్లు రద్దు చేయాలి. 3. కేసులన్నిటినీ ఉపసంహరించుకోవాలి. 4. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ సంఘాలపై గల నిషేధాన్ని రద్దుచేయాలి. 5. నల్లగొండ జిల్లా ప్రజలమీద విధించిన లక్ష రూపాయల సమిష్టి జుర్మానాను రద్దుచేయాలి. 6. హత్యలు, దోపిళ్ళు చేయించిన దేశముఖులను, జమీందార్లను, వారి ఏజంట్లను, రౌడీలను అరెస్టుచేసి శిక్షించాలి. 7. విచారణ కమిటీలో ప్రజల తరపు వారుండాలి. మొదటినుండీ యిప్పటి వరకు ప్రజలపైన జరుగుచున్న దోపిడీ అక్రమాలు, అక్రమవసూళ్ళు,అన్యాయాలను విచారించాలి. పోలీసు, మిలిటరీ దాడులలో జరిగిన అఘాయిత్యాలు, కాల్పులనుగూర్చి విచారించాలి.

పై విధంగా జరిగినప్పుడే విచారణ వలన ప్రజలకు న్యాయం కలుగుతుంది. లేకపోతే వట్టి బూటకమవుతుంది.

కాబట్టి పైవిధంగా చేయాలని ప్రజలందరూ కోరాలి. ఇదేమీ చేయకుండా ఇప్పుడువిచారణతంతు జరుపుతున్నారు, కాబట్టి ఇప్పటి విచారణ కమిటీని ప్రజలు బహిష్కరించాలి. ఈ విచారణ కమిటీ గ్రామాలకు వచ్చినప్పుడు ప్రజలెవరూ దానిముందు సాక్ష్యం, వాఙ్మూలాలు ఇయరాదు—అని కోరాయి.

సూర్యాపేట తా॥లో బహిష్కరణ

ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీల విజ్ఞప్తి ననుసరించి, విచారణ కమిటీకి ప్రజలు తగిన జవాబుచెప్పారు. సూర్యాపేట తాలూకా గ్రామాలకు విచారణ కమిటీ రాగానే, ప్రతి గ్రామంలో నల్లజెండాలు ఎత్తారు. "విచారణ కమిటీని బహిష్కరించాలి" అని గోడలకు కాగితాలు అంటించారు. పైన వివరించిన కోర్కెలను నినాదాలుగా పల్కుతూ ప్రజలు ఊరేగింపులు చేశారు. విచారణ కమిటీ బాలేముల, బురకచర్ల, పాత సూర్యాపేట, నెమ్మికల్లు, శింగారం గ్రామాలకు కూడా వచ్చింది, ఆంధ్రమహాసభ సభ్యులు కమిటీని బహిష్కరించారు.

[మా విలేఖరి]

సంఘంపైన తప్పుడు సాక్ష్యాలు

ఇదే సమయం అనుకుని కొందరు ప్రజాపీడకులు తప్పుడు సాక్ష్యాలకు పూనుకున్నారు. పాత సూర్యాపేట దేశముఖు పేరు కుందూరు లక్ష్మీకాంతరావు. ఇతనికి 25 వేల ఎకరాలుంది, చాల సంవత్సరాలనుండి ప్రజల రక్తం పీల్చుతున్నాడు. తన తొత్తులను కొందరిని ప్రోగుచేసి సంఘానికి వ్యతిరేకంగా అభూతకల్పనలు సాగించాడు. ఇతగాడి ఏజంటు ఇలా సాక్ష్యమిచ్చాడు:

"మనకు స్వరాజ్యంవస్తుంది. మనమే రాజ్యమేలుతాం, తహశీల్దార్, తాలూక్‌దార్ పదవులు మనకే వస్తాయి. పనిపెలలతో రిజర్వుమ కొడితే ఓడిపోతారు." అని సంఘం చెప్పిందని అభూతకల్పనలు కల్పించాడు. ఇంకా భూములిప్పిస్తామనీ లెవీధాన్యం ఇచ్చుకోకుండా చేస్తామన్నారని, పంచదార, కిరోసిన్, బట్టలిప్పిస్తామని చెప్పినట్టునూ, అందుకై సంఘంలో చేరినట్లునూ కథల్లాడు.

కాంగ్రెస్ ప్రచారకులు కల్పించిన భ్రమలు

విచారణ కమిటీవచ్చి అంతా చేసిపెడుతుందని కొందరు కాంగ్రెస్ ప్రచారకులు శింగారం గ్రామాల్లో భ్రమలు కల్పించారు. వారు విచారణ కమిటీ ముందు తమపై విధించబడిన "సాముదాయిక జరిమానాలను" రద్దుచేయాలని కోరారు, "ఈ విషయమై మేము ఏమీ చేయలేము" అనికమిటీవారు జవాబిచ్చారు, "లెవీధాన్యం(గల్లా),పండినా పండకపోయినా బలవంతంగా వసూలుచేస్తున్నారు" అని చెప్పారు ప్రజలు. "అలా ఇచ్చుకోకపోవడం తప్పదు" అని జవాబు. ఇలాగే, కాంగ్రెస్ వాదులు ప్రజలచే పెట్టించిన దరఖాస్తులలో ఏఒక్కదానికీ ఈబూటకపు విచారణకమిటీ సమాధానం ఈయలేదు. జన్నారెడ్డి ప్రతాపరెడ్డి (దేశముఖు) భూములను ఆక్రమించుకొన్నాడనీ, తిరిగి తమకు ఇప్పించాలనీ రైతులు కోరారు. కాని వాటికి కమిటీ జవాబు చెప్పలేదు.

విచారణ కమిటీతోనే అంతా జరిగిపోతుందని భ్రమలు కల్పించిన కాంగ్రెస్ ప్రచారకుల ధోరణిని ప్రజలు అర్థంచేసుకొన్నారు.

హుజూర్ నగర్ తాలూకాలో

చందుపట్ల గ్రామానికి విచారణకమిటీ వచ్చేసరికి ప్రజలు ఇండ్లపైన నల్లజెండాలను ప్రదర్శించారు. "బూటకపు విచారణ కమిటీని బహిష్కరించండి!" అన్న కరపత్రాలు గ్రామం నిండా పంచిపెట్టబడినాయి. పెత్తందార్లకు వణుకు పుట్టింది. కొన్నిజెండాలను కరపత్రాలను ప్రోగుచేసి విచారణ కమిటీముందు కుప్పవేశారు. ప్రజలెవ్వరూ కమిటీముందు వచ్చి ఏమీ చెప్పుకోలేదు. గ్రామపెత్తందార్ల ఏజంట్లుమాత్రం సాక్ష్యం ఇచ్చారు. మల్లారెడ్డిగూడెం గ్రామ పెత్తందారు తొత్తుఅయిన కాకునూరు ముత్తయ్య మాత్రం ఇలా వాఙ్మూలం ఇచ్చాడు. "సంఘం పెట్టుకొన్నది మేంకాదు. మా కుర్రవాళ్ళు" అనిచెప్పాడు. దీనికి ప్రజలంతా అసహ్యించుకున్నారు. అతని కొడుకే అతన్ని మందలించారు. వడ్ల పావయ్య అనే ఆయనతోగూడ ప్రజలకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇప్పించాలని మల్లారెడ్డిగూడెం గ్రామాధికారులు ప్రయత్నించారు. కానిఅతడు యదార్థమే చెప్పాడు. "గ్రామాధికార్లు, ప్రభుత్వాధికార్లు విపరీతంగా లంచాలు తింటారు" అని చెప్పాడు. కమిటీవారు "మీరు కత్తులు తుపాకులు ఉపయోగించారటగా" అని ప్రశ్నించారు. అందుకు పావయ్య ఇలా సమాధానం చెప్పాడు. "మేమే తుపాకులు కాలిస్తే మాగ్రామస్థులు అర్గురు చావలిసిన పనేమిటి? నిష్కారణంగా మిలిటరీ కాల్పులు కాల్చింది. మా యింటి గోడకుకూడా రంధ్రం పడింది." ఇంకా రంధ్రం అలాగేవుంటే వెంటనే పూడ్చివేయవలసిందని విచారణ కమిటీవారు మాహాదొడ్డ సలహానిచ్చారు;

స్త్రీలు కార్లకు అడ్డం పడ్డారు

ఇంకా మల్లారెడ్డిగూడెం ప్రజలు 21 మంది జైలులో వున్నారు. "మీరు సాక్ష్యం చెప్పండి. మీవాళ్ళను వదలిపెడతారు."అని పెత్తందార్లు వారి భార్యలను తల్లులను మోసగించారు. కాని విచారణకమిటీవారు, వారి విడుదల సంగతే ఎత్తకుండా మోటార్లెక్కారు. "మావాళ్ళ సంగతి ఏమిటి? ఎందుకు జైలులో పెట్టారు? వదలిపెట్టండి"అని స్త్రీలు కార్లకు అడ్డం పడ్డారు. బంట్రోతులచేత వాళ్ళను లాగిపారవేసి, విచారణకమిటీవారు. "అ పని మాదికాదు" అంటూ వెళ్ళిపోయారు.

ఈ బూటకపు విచారణతో ప్రజలకు ముఖం మొత్తిపోయింది. "ఇలాంటి కమిటీ వస్తుందని మొదలే మేము అనుకోలేదు. మోసపోయ్యాము, మనవాండ్లు కరపత్రాలలో చెప్పినదంతా జరిగింది. సంఘంవారు చెప్పినా వినకుండాపోతిమే" అని పశ్చాత్తాపం పొందారు.

గుర్రం గుడ్డిదైనా దాణాకు తక్కువలేదు

గుర్రం గుడ్డిదైనా దాణాకు తక్కువలేదనే సామెత ఈ విచారణ కమిటీకి అన్వయించుతుంది. విచారణ కమిటీ రాకకు పెద్ద [illegible] హుజూర్‌నగర్ నుండి మల్లారెడ్డిగూడెం వరకు 11 మైళ్ళు [illegible]. కిరుప్రక్కలా [illegible] వేచారు. ఫిబ్రవరి 15 వ తేదీ[illegible] వచ్చే గ్రామాలలో [illegible] అలికి ముగ్గులు పెట్ట[illegible]పోతే రు 10 లు జరిమానా [illegible] గ్రామాధికార్లు టముకు[illegible] తమ గ్రామస్థుల [illegible] గొన్నందుకా ఈ వందు[illegible] ప్రశ్నించారు. మల్లారెడ్డి[illegible] ఈ ఆజ్ఞలను లెక్కచేయ[illegible]

7 వ తేదీనుండి 15 [illegible] ఒక యకరం ప్రదేశంలో [illegible]డానికి చాకలివాండ్లను, [illegible] మంగలి, కుమ్మర్లను [illegible]తంగా వెట్టి చేయించారు. [illegible] నుండి వచ్చినవాళ్ళకు [illegible] రోజులు తిండైనా పెట్టలేదు.

తర్వాత ఎన్నడో మల్లారెడ్డి[illegible] కారి అర్ధశేరు జొన్నలి[illegible] 13-14 వ తేదీలలో అది [illegible] "తిండి పెట్టమని" అడిగి[illegible] పెండ్లాల నమ్ముకొని తినండి[illegible] కారు కూతలు కూశాడు. [illegible] ప్రతి వారినీ ఏదో వంకతో చెప్ప[illegible] కొట్టాడు. చాలాగ్రామాలనుండి [illegible] పందిరికి గొన్నచొప్ప [illegible] తెప్పించారు. కొందరి రైతుల[illegible] రించి పాలు, పెరుగు కాజేశారు. [illegible] మండి పచారీ సరుకు తెప్పించారు [illegible] ఇంటికి 10 రూపాయల చందా అని [illegible] నెత్తిన రుద్దారు. 15 వ తేదీకి హుజూర్ నగర్‌లో 100 కోళ్ళు, మూడు గొర్రెలు, కోడిగ్రుడ్లు ఒక జల్లెడు, 5 బిందెల పాలు బలవంతంగా కాజేశారు. బంట్రోతు గౌండ్లవారి ఇంటిపైబడి కల్లుతాగారు.

తెల్లవారేసరికి కరపత్రాలు

14 వ తేదీ తెల్లవారేసరికి, "విచారణ కమిటీని బహిష్కరించండి", "నిన్న వరకు గూండాల రాజ్యం, ఇవాళ మిలిటరీ రాజ్యం" మొదలగు కరపత్రాలు గ్రామపెత్తందార్ల వక్కిలలోను, తహశీల్‌దార్ల కాంపులలోను, విచారణ కమిటీ కాంపులలోను వేయబడినాయి. విచారణ కమిటీ తెల్లమొగం వేసింది.

వెలువడింది!

1946 లో భారతదేశం రాజకీయ సమీక్ష

రచయిత: గంగాధర అధికారి

వెల 0—4—0

యుద్ధానంతరం దేశ స్వతంత్ర్యం కొరకు అన్ని దేశాలలో మాదిరిగానే భారతదేశంలో కూడ శిధిలమైపోతూన్న సామ్రాజ్యవాద నిరంకుశ పరిపాలన యంత్రాన్ని నాశనంచేసి స్వాతంత్ర్యాన్ని పొందాలన్న సంవత్సరమిదే.

ప్రజా స్వాతంత్ర్యోద్యమానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదుల అసాధారణమైన ఎత్తుగడలు వేసి భయంకరమైన అంతఃకలహాలు కల్పించి స్వాతంత్ర్య పోరాటాన్ని అన్నదమ్ముల రక్తప్రవాహంలో ముంచెత్తడానికై పన్నిన పన్నుగడ ఈ సంవత్సరమే.

ఈ సంవత్సరంలో జరిగిన ఘటనలు అన్నీ వ్రాయబడ్డాయి. అందరూ తెలుసుకోండి.

ప్రజాశక్తి, బెజవాడ.

(క)డుపునిండా తిండి, వంటినిండా బట్ట, నిలువ నీడ, జీవించడానికి భృతి, ఇవ్వగల్గినదే ప్రజాబడ్జెట్

కాని ప్రకాశంగారి బడ్జెట్ ప్రజావసరాలను తీర్చడంలేదు

1947-48 సంవత్సరంలో ప్రభుత్వా(ని)కివచ్చే ఆదాయం 48 కోట్ల 24 లక్షల (...) వేలు. ఇందులో, ప్రభుత్వం తల(పె)ట్టిన క్రొత్త పన్నులద్వారా లభింప(బోయే)న్న ఆదాయంగూడ యిమిడివుంది. (ఖ)ర్చు 48 కోట్ల 72 లక్షల 81 వేలు (అ)ని అంచనా వేయబడింది. ప్రభుత్వా(ని)కివచ్చే లోటు భర్తీచేయడానికి రెవిన్యూ (ఖ)ర్చు ఫండునుండి ఒకకోటి 49 లక్షలు (ప్ర)భుత్వం తీసుకుంటుంది. దీనితో యీ (సం)వత్సరం 57 వేల రూపాయలు (మి)గులుతుందని అంచనా వేయబడింది.

గత సంవత్సరంతో పోల్చిచూస్తే (ప్ర)భుత్వ ఆదాయమూ, ఖర్చు గూడ (త)గ్గింది. ఆదాయంలో 10 కోట్లకు పైచి(లు)కు తగ్గింది. ఈ తరుగు ప్రధానంగా మద్యనిషేధం మూలంగాను, గుఱ్ఱపు పందాలను రద్దుచేయడంవలన యేర్ప(డి)ంది. ఈ తరుగును భర్తీచేయడానికి (కొ)త్త క్రొత్తపన్నులు వేశారు.

గత సంవత్సరంకన్న మొత్తంమీద సుమారు 7 కోట్లు ఖర్చు తగ్గింది. గత ఏడాదిలో 57 కోట్లవరకు ఖర్చువుంటే, ఈ సంవత్సరం 50 కోట్లు మాత్రమే వుంది. ఈ తగ్గుదలకు ముఖ్య కారణం. గత ఏడాదిలో హరిజనోద్ధరణ. గ్రామ పునర్నిర్మాణం కార్యాలకు 4 కోట్లు ప్రత్యేకించారు. పల్లెటిప్రాంతాల్లో పౌష్టికాహారం(?) పాలు ఉచితంగా సప్లయి చేయడానికి 2 కోట్లకు పైగా వుంచారు. కరువునివారణ కార్యాలకు 1 కోటికి పైగా అట్టిపెట్టారు. ఈ సంవత్సరపు బడ్జెటులో యీ ఏర్పాట్లు ఏమీ లేవు. హరిజనోద్ధరణ, గ్రామ పునర్నిర్మాణ కార్యాలకు ప్రత్యేకించిన 4 కోట్లలో దాదాపు 3½ కోట్ల వరకు ఖర్చుపెట్టబడకుండామిగిలిపోవడం విచిత్రంగా వుంది. ఈ సంవత్సర బడ్జెటులో యీకార్యాలకు దమ్మిడిగూడ ప్రత్యేకించకపోవడం మరీ విచిత్రంగా వుంది. కొంప, గోడూ లేకుండా, తిండికి, బట్టకు కరువై హరిజనులు అన్ని వర్గాలకంటె అతి దారుణ బాధలకు గురి అయి కటకటలాడిపోతున్నారు అయినా హరిజనుల అభివృద్ధికని ప్రత్యేకించిన స్వల్ప మొత్తాన్నిగూడ పూర్తిగా ఖర్చుపెట్టలేదు కాంగ్రెస్ మంత్రివర్గం. దేవుని పేరుతో పూజారి ఆరగించినట్లుంది కాంగ్రెసు మంత్రివర్గ హరిజనోద్ధారణ కార్యక్రమం.

ఈ బడ్జెటులోని ముఖ్యాంశాలు:

1. రు 5000 ల నికర వ్యవసాయాదాయం వచ్చే వారిపై పన్ను విధించబడుతుంది. దానివలన ఒక కోటిరూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేయబడింది.

2. మోటారు స్పిరిట్ పై పన్ను పెంచారు. దానిఫలితంగా సుమారు 35 లక్షలు ఆదాయం వస్తుంది.

3. సినిమా, నాటకం వగైరా వినోద ప్రదర్శనాలపై పన్ను హెచ్చించబడింది. ప్రతి టిక్కెటుమీద దానివెలలో మూడవ వంతు పన్ను విధించబడుతుంది. దీని వలన స్థానికసంస్థలకు రావలసిందిపోగా

నిరంకుశోద్యోగులు తయారుచేసిన బడ్జెట్‌కు కాంగ్రెస్ మంత్రివర్గం తన ముద్రవేసింది

మద్రాసు అసెంబ్లీలో 1947-48 బడ్జెటును ప్రధాని ప్రకాశంగారు ఈనెల 1వ తేదీన ప్రతిపాదించారు. కాంగ్రెసు మంత్రివర్గం యేర్పడ్డతరువాత యిది రెండో బడ్జెటు. ప్రజలదృష్ట్యా యీబడ్జెటు గతసంవత్సరం బడ్జెటుకంటె ఏమాత్రం మెరుగుగాదు. నేటి ప్రజల అవసరాలను గుర్తించి తయారుచేసిన బడ్జెటుకాదు. నిరంకుశ ప్రభుత్వ యంత్రాన్ని సాగించేందుకు నిరంకుశోద్యోగుల పథకాలను అనుసరించి తయారుచేసిన బడ్జెటేయిది.

గత సంవత్సరం జులై నెలలో కాంగ్రెసు మంత్రివర్గం మొదటి బడ్జెటును ప్రతిపాదించింది. కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడేదానికి ముందున్న అడ్వైజర్లచే ఆ బడ్జెటు తయారు చేయబడింది. స్వల్పమార్పులతో ఆ బడ్జెటునే ప్రకాశంగారు శాసనసభ్యులచేత ఆమోదింప జేయించారు. అడ్వైజర్ల అడుగుజాడల్లోనే ప్రకాశం మంత్రివర్గం నడిచింది. తగినవ్యవధి లేదనే సాకుచెప్పుకొని తప్పుకోడానికి అపుడు ప్రకాశంగారు ప్రయత్నించారు. కాని ఇప్పుడూ అదేసాకు చెప్పడానికి వీలులేదు. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలోని వాగ్దానాలను అనుసరించి తగిన పారిశ్రామిక వ్యవసాయిక ప్రజోపకర పథకాలను అమలు పరచేందుకు ప్రజా బడ్జెటును తయారుచేయడానికి తగినంత వ్యవధి వుంది. కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడి 10 మాసాలకు పైగా దాటింది. ప్రజలు పదేపదే నెత్తినోరుపెట్టుకొని తమ అవసరాలను, కోర్కెలనుగూర్చి మొత్తుకుంటున్నారు. అయినా కాంగ్రెసు మంత్రివర్గం వీటన్నిటిని పెడచెవినిబెట్టి నిరంకుశ ప్రభుత్వోద్యోగులు తయారుచేసిన బడ్జెటుకు ఆమోదించి దాన్ని శాసనసభలో ప్రతిపాదించింది.

నూటికి పది వంతులచొప్పున ప్రభుత్వానికి యెంతరాగలదో గుణించలేదు. దీన్ని ఈ సంవత్సరం ఆదాయం అంచనాలలో చేర్చలేదు.

4. మద్యనిషేధం మరి యెనిమిది జిల్లాలకు వ్యాపింప జేస్తారు. దీని ఫలితంగాను యిప్పుడు అమలులోవున్న మద్య నిషేధం ఫలితంగాను, 5 కోట్ల 80 లక్షలు ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోతుంది.

5. మద్రాసులోను, ఉదకమండలంలోను గుఱ్ఱపుపందాలను నిషేధించుతారు. ఇందు మూలంగా ప్రభుత్వ ఆదాయంలో దాదాపు 18½ లక్షలు తగ్గుతుంది.

6. అధికాహారోత్పత్తికిగాను బావులు త్రవ్వించేందుకు సబ్సిడీలు ఇకమీదటగూడ ఇస్తారు. 1¼ కోట్ల రూపాయలు ఇందుకు ఖర్చుచేస్తారు. అయితే ఇందులో సగభాగం కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి గ్రాంటుగా ఇస్తుంది.

7. గత సంవత్సరం పోలీసుశాఖకు ప్రత్యేకశ్రద్ధ చూపినట్లే (జీతాలు పెంచడానికి కాదు; మారణ ఆయుధధారణ చేయించేందుకు) యీ సంవత్సరం సి. ఐ. డి. శాఖనుఅభివృద్ధి జేయడానికి దాదాపు రెట్టింపు ఖర్చుపెడుతున్నారు. గత సంవత్సరం 5¼ లక్షలు ఖర్చు పెడుతూంటే యీ సంవత్సరం 9½ లక్షలవరకూ ఖర్చుపెడతారట!

ఈ సంవత్సరం బడ్జెటులో యివి ప్రధానాంశాలు. వివరాలను కొంతవరకు పరిశీలిస్తే ప్రజామంత్రులుగా తయారు చేయవలసిన ప్రజాబడ్జెటుగాదని స్పష్టపడుతుంది. నిరంకుశ ప్రభుత్వోద్యోగులు తయారుచేసి పెట్టిన బడ్జెటుకు కాంగ్రెసు మంత్రివర్గం ముద్రకొట్టారని తేలికగా బోధపడుతుంది.

నేటి ప్రజల అవసరాలు

తిండికరువు ఇంకా తీవ్రంగానేవుంది. రాష్ట్రమంతటా 12 ఔన్సుల రేషనైనా అమలు జరపడంలేదు. పంటలు వచ్చినా ఇంకా కొన్ని జిల్లాలలో 8 ఔన్సుల రేషను తప్పడంలేదు. కాయకష్టం చేసే కార్మికులకు 16 ఔన్సుల రేషను యిస్తామన్నది ఉత్తవాగ్దానంగానే వుంది. ఈ సంవత్సరం డెల్టా గ్రామాలలో పంటలు తగ్గడంమూలాన కరువు మరీ తీవ్రమయ్యేట్లుంది. భూములులేని పేద ప్రజాసామాన్యం, వ్యవసాయ కూలీలు యిప్పటికిప్పుడే కూటికి కరువువాతబడుతున్నారు. తరుగుప్రాంతాల ప్రజలు రేషన్లు సప్లయిగాక బాధపడుతున్నారు.

తిండి తరువాత మానవునికి బట్ట ప్రధానం. బట్టకరువు ఇంతలో తొలగేట్లు

(మా ఆర్థిక విలేఖరి)

లేదు. ప్రభుత్వం మిల్లుగుడ్డకు పెట్టిన రేషనింగు ఒక పార్సుగానున్నది. సంవత్సరానికి మనిషికి ప్రభుత్వం సప్లయిచేస్తానన్న 6 గజాల గుడ్డ సవత్సరం పొడుగునా మానం కాపాడుకోడానికి కూడ చాలదు. ఆకోటాగుడ్డకుగూడ ఇంతవరకు నోచుకోని వాళ్ళు వున్నారంటే ఆశ్చర్యమేమీ లేదు. అంతులేని దొంగవ్యాపారం చేత నిరర్థకమైన ప్రభుత్వపు టెక్స్‌టయిల్ పాలసీవలన గుడ్డ కరువు నానాటికి తీవ్రమౌతోంది.

జీవితావసరవస్తువుల విషయం చూద్దామంటే అంతకంటే అధ్వాన్నంగా వుంది. కాంగ్రెసుమంత్రివర్గం అధికారంలోకి వచ్చిన తరువాత జీవితావసర వస్తువుల కరువు మరీ హెచ్చిందంటే అతిశయోక్తిఏమీలేదు. ఉదాహరణకు అగ్గిపెట్టెలు, కొబ్బరినూనె విషయం తీసుకుంటే చాలు. 0-0-6 అమ్మాల్సిన అగ్గిపెట్టె 0-1-6 మొదలు బేడా, మూడణాలుకూడా అమ్ముతూంది కొబ్బరినూనె సంగతి అందరికీ తెలిసినవిషయమే. కంట్రోలు రేటు వీసె 1కి 2-7-0 లు అయితే దొంగమార్కెటులో రు 6 లు నుండి రు 8 ల వరకు అమ్ముతోంది. అదిగూడ దుర్లభంగా క(ల్)తీమానే. ఇదేవిధంగా మంచినూనె, బెల్లం, చింతపండు వగైరాలకుగూడ ధరలు పెరిగిపోయాయి.

రైతుల పనిజూస్తే 'అమ్మబోతే అడవి; కొనబోతే కొరివిగా' వున్నది. వ్యవసాయానికి కావాల్సిన బండిపట్టాలు, పలుగులు, పారలు వీటికి మాత్రమే యిదివరకు యిబ్బంది పడేవాళ్ళు. ఇప్పుడు సమస్త వస్తువుల కరువు వ్యాపించింది. జనపనేతనాలు కొనుక్కోవడంలో మంత్రివర్గం వర్తకులకనుకూలంగా అవలంబించిన అన్యాయపు పంథాతో రైతులు పడ్డ యమయాతనలు జన్మలో మరచిపోరు. దుక్కిటెద్దుకు ఉలవలు కొనడానికి, పాడి పశువులకు తవుడుకొనడానికి రైతులు పడేశ్రమలు వర్ణనాతీతం. ఉలవలు, బస్తా 1కి రు 50/-లు పెట్టినా దొరకవు. తవుడు కంట్రోలు రేటు బస్తా 1కి 6—8—0 వుంటే దొంగమార్కెటులో రు 16/-లు పెట్టినా లభించడం కష్టమౌతోంది. ఈవిధంగా రైతులు కొనేవస్తువులు కొరివిగావుంటే, పండిన పంట అమ్ముకుందామంటే అడివిగా వుంది. కంట్రోలు రేటు బస్తా 1కి రు 10 లకు తగ్గించబడింది. ఆరేటు కైనా కొనేనాదుడేలేడు. వ్యవసాయ ఖర్చులకు, శిస్తు దబ్బులకు చేతిలోపైసాలేక నానాబాధలు రైతులు పడుతున్నారు.

దొంగమార్కెట్ల ప్రాబల్యంతో ధరలు విపరీతంగా పెరగడంవలన చిన్న ఉద్యోగస్తులు యెన్నడూ లేనంతగా బాధపడుతున్నారు. తిండికి, బట్టకు చాలక జీతాలు పెంచమని గొల్లున గోలజేస్తున్నారు. కార్మికులు కనీస జీతాలు యేర్పరచమని కోరుతున్నారు. విద్యార్థులకు తగిన విద్యాసౌకర్యాలు లేవు. ఉపాధ్యాయులకు ముఖ్యంగా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయులస్థితి చాలహీనంగావుంది. నెలకు కనీసం రు 50/-లకు తక్కువ యెవరికీగూడా జీతం వుండరాదని ఆందోళన చేస్తున్నారు. తమకోర్కెలు ఏప్రిల్ 1 లోగా తీర్చకపోతే లక్షమంది ఉపాధ్యాయులు సమ్మెచేయాలని మద్రాసు సమావేశంలో తీర్మానించారు.

ప్రజల ఆరోగ్యం నానాటికి క్షీణిస్తుంది. యుద్ధకాలంలోను, యుద్ధానంతరం ఆహార ప్రమాణం నానాటికి తగ్గిపోవడంవలనశరీరదారుఢ్యం, జబ్బులను తట్టుకొనేశక్తి క్షీణించిపోతోంది. ఇటీవల అంటువ్యాధులు విపరీతంగా వ్యాపిస్తున్నాయి. ప్రస్తుతం, కొన్ని జిల్లాలలో మసూచి ప్రబలంగా (...) వార్తలు వస్తున్నాయి. ప్రభు(త్వం క)ల్పించే ఆరోగ్య సౌకర్యాలు, (వ్యాధి నివా)రణోపాయలు యేమాత్రం చాలి(నవి)గా లేదు.

ప్రజలు నేడు యీవిధంగా (...) యిక్కట్లపాలు అవుతున్నారు. (...) దుర్భరపరిస్థితులను తొలగించ(డానికి ప)రిష్కారం జూపని బడ్జెటు ప్రజా (బడ్జెటు) గాదు. కడుపునిండా తిండి, వంటినిండాబట్ట, తలదాచుకోవిల్లు జీవించడానికి భృతి యివ్వగల్గినదే ప్రజాబడ్జెటు. (కా)ని దురదృష్టవశాత్తు కాంగ్రెసు మంత్రివర్గం అయిన ప్రకాశం మంత్రివర్గం (ఇంత)వరకు తయారుజేసిన రెండుబడ్జెట్లుగూడ ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకో(లే)దు.

తిండికరువు తీవ్రంగానే ఉంటుంది

ఆహారసమస్య సమగ్రంగా పరిష్కారం గావడానికి అధికంగా భూములను సాగులోకి తెచ్చి అధికపంటలు పండించడంప్రధానమైనవిషయం. కానియీనాడు లక్షలకొలది బంజర్లుజమీందార్ల చేతులలో ఉండిపోయాయి. ఇవిగాక సాగుకు లాయకైన ప్రభుత్వ బంజర్లు అనేక లక్షల యెకరాలున్నాయి. ప్రభుత్వ లెక్కలబట్టే 50 యెకరాలకు మించిన భూఖండాలుగా వున్న బంజర్లు మద్రాసు రాష్ట్రంలో 7 లక్షలకు పైగా వున్నాయి. ఈ లక్షలాది యెకరాల బంజరు భూములను కుటుంబ పోషణకు చాలినంత భూములుమాత్రం వున్న పేదరైతుల చేత, అసలే భూములులేని వ్యవసాయ కూలీలచేత తక్షణమే సాగుచేయించి ఆహారసమస్య చాలవరకు పరిష్కారమౌతుంది. పేదరైతులకు, కూలీలకు పొట్టనిండ తిండి దొరుకుతుంది. కాని కాంగ్రెసు మంత్రివర్గం అధికాహారోత్పత్తికి యీ విధంగా పూనుకోలేదు. రైతులను సాగుచేయనివ్వకుండా భూములను బీడుపెట్టి కూర్చున్న జమీందార్లకే బంజరు భూములపై పెత్తనమంతా అప్పగించబోతున్నారు. పెద్ద పెద్ద భూస్వాములు, మిరాశీదార్లు రైతులు పండించేపంటలో మూడింటరెండుపాళ్ళు, ముప్పాతికి భాగం, కౌలుక్రింద దారుణంగా కాజేస్తుంటే కాంగ్రెసు మంత్రివర్గం అంగీకరిస్తోంది. కౌలుపద్ధతిని పూర్తిగా రద్దుచేయడానికిగాని, కనీసం న్యాయమైన కౌలురేట్లను ఏర్పరచడానికిగాని, మంత్రివర్గం ముందుకు రావడంలేదు. ఈ విధముగా అధికాహారోత్పత్తికి పెద్ద అడ్డంకులుగావున్న జమీందారీ విధానానికి, భూస్వామ్య పద్ధతికి పెద్ద యెత్తున నష్టం కలగకుండా అధికాహారోత్పత్తి పుద్యమాన్ని సాగించాలని చూస్తోంది. ఈ దృక్పథమే బడ్జెటును తయారు చేయడంలో ప్రతిబింబిస్తోంది. అందుచేతనే అధికాహారోత్పత్తిని తీవ్రపర్చడానికి సామ్రాజ్యవాద ప్రభుత్వపు నిరంకుశ ఉద్యోగుల పథకం తప్ప ప్రజామంత్రులకు ప్రజాపథకాలు ఏమీ కానరావడంలేదు.

నీటివసతులు నామమాత్రంగానే వున్నాయి

కరువు నివారణకు దూరదృష్టితో తగిన ఏర్పాట్లు చేయలేదు

(...)బావుల నిర్మాణంకొరకు ఒకటిన్నర కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడాన్ని ఉద్దేశించడం మినహా అధికాహారోత్పత్తి విషయంలో నూతనపంథా ఏమీలేదు. వ్యవసాయశాఖ డైరెక్టరుఒకప్రణాళికను తయారుచేశారు. దాని ప్రకారం 5 ఏండ్ల మీద మొత్తం 7 కోట్ల 85 లక్షల రూపాయలు అవుతుందని అంచనా వేశారు. ఇందులో 1947—48 కి 1 కోటి 16 లక్షల వ్యయం అంచనా వేయబడింది. కృత్రిమఎరువులుత్పత్తి చేయడం, నీటివసరులను బాగుచేయించడం, ట్రాక్టర్లు మొదలైన యంత్రాలను ఇప్పించడం, యంత్ర సహాయంతో భీడులు(?)కోడడం యీ వసతులు యీ ప్రణాళిక ప్రకారం కల్పించబడుతాయి. వీటన్నిటిద్వారా రైతులకు సాయం చేయబడుతుంది అని ప్రధాని ప్రకాశంగారు బడ్జెటు ఉపన్యాసంలో అధికాహారోత్పత్తికి ఏర్పాట్లగూర్చి ప్రసంగిస్తూచెప్పారు. వ్యవసాయశాఖ డైరెక్టరు ప్రణాళికను తయారుచేసారు గాని ప్రభుత్వం ఇంకా ఆఖరు వుత్తర్వులు జారీ చెయ్యలేదట! అందుచేత ఆ ప్రణాళికగూడ యీ సంవత్సరం అమలులోకి వచ్చేదిగాదట.

అధికాహారోత్పత్తికంటూ ఎరువులు ఇప్పించడం మంచి విత్తనాలు సరఫరా చేయడం పితపసంటలకు సబ్సిడీలివ్వడం వగైరా పనులన్నీ అడ్వైజర్లకాలం నుండిచేస్తూనేవున్నారు. వీటిఫలితంగాఅధికాహారోత్పత్తి యెంతైనదీ, తిండికొరత యెంతతీరినదీ ఆచరణలో రేషనుకోతలే రుజువుచేశాయి. ఆహారసమస్య తీవ్రముగానేవుంది. ఈవిషయం స్పష్టంగా కన్పిస్తూన్నా అధికాహారోత్పత్తికి నూతన పథకం యేమీలేదు. బంజరుసాగుల ప్రసక్తిలేదు, భూస్వామ్య పద్ధతిని అరికట్టడానికి మొదటిమెట్టుగా న్యాయమైన కౌలురేటును నిర్ణయించడంగూడా లేదు. వ్యవసాయశాఖ డైరెక్టరు ప్రణాళికలో యీవిషయాల ప్రసక్తేలేదు. ఆప్రణాళిక మిరాశీదార్లు, జమీందార్లు, యూరోపియన్‌ప్లాంటర్లు తమపొలాలనుండి అధిక లాభాలు తీయడానికితప్ప ప్రజలకు కడుపునిండా కూడుపెట్టేందుకు అధికాహారోత్పత్తి గావించేందుకు యెంతమాత్రం ఉపయోగపడదు.

నీటివసరులు నామమాత్రం

అధికాహారోత్పత్తికి బంజరుభూములన్నీ సాగులోకి తేవడంతోపాటు, వాటికి తగిన నీటిపసపాయాలు, మురుగుపసపాయాలు కల్గించాలి. ఇందుకు ఇరిగేషను ప్రాజెక్టులను నిర్మించాలి. కాని ప్రభుత్వం చేసినదేమిటి? బావులనిర్మాణంకు 1½ కోట్లు ఖర్చుపెట్టబడే మాట వాస్తవమే అయినా ఈమొత్తం నేటి అవసరాలకెంతమాత్రం చాలదు. తరతరాలనుండి నీటిపారుదల వసరులను జమీందార్లు, ప్రభుత్వనిరంకుశోద్యోగులు పాడుపెట్టారు. ముఖ్యంగా జమీందారీ గ్రామాలలోను, రాయలసీమ గ్రామాలలోను పంటచెరువులను బాగా మరమ్మతు చేసి అభివృద్ధి చేయకపోతే అధికాహారోత్పత్తి అటుంచి అసలు ప్రస్తుత ఆహారోత్పత్తే దెబ్బతింటుంది. కాని ఇందుకు బడ్జెటులో నామమాత్రపు ఏర్పాటుతప్ప యిప్పటి అవసరాలకు అనుగుణ్యంగా ఏమాత్రం ఏర్పాటులేదు.

విద్య, ఆరోగ్యం మొదలగు ప్రజోపకార్యాలపై నిర్లక్ష్యం

ఇరిగేషను క్రింద యీ సంవత్సరం 4 కోట్ల 11 లక్షలు ఖర్చుపెట్టుతారు. ఈ మొత్తంలో దాదాపు 2¾ కోట్లు పి. డబ్ల్యు. డిపార్టుమెంటు పరిపాలనా ఖర్చులక్రింద ప్రతిసంవత్సరం గావించే మామూలు కాలవ మరమ్మతుల క్రింద పోతుంది. తతిమ్మా కోటి 60 లక్షలు మాత్రం నీటివసరులు కలుగజేయడానికి ఖర్చుపెడతారు. ఇరిగేషను విషయంలో యీసంవత్సరం గావించిన ముఖ్య ఏర్పాట్లు యివి. పెదలంక డ్రెయిన్‌కు మూడు లక్షలు. గన్నవరం అక్విడెక్టుపైన సిమ్మెంటు బ్రిడ్జి కట్టడానికి 15 లక్షలు. దెందులూరు వగైరా గ్రామాలకు నీటి సౌకర్యాలకు దాదాపు 2 లక్షలు. కర్లపాలెం సైఫన్‌కు 70 వేలు. కండ్లేరు ప్రాజెక్టుకు 80 వేలు. రాంపేరుముంపు నివారణకు 20 లక్షలు. దిగువ భవానీ ప్రాజెక్టు (అనంతపురుజిల్లా) 28 లక్షలు ప్రత్యేకించారు. తుంగభద్రా ప్రాజెక్టుకు 130 లక్షలు యిచ్చారు. యుద్ధానంతర పునర్నిర్మాణ స్కీములక్రింద రామపాద సాగర ప్రాజెక్టు పరిశోధనకు 4 లక్షలు మాత్రం ప్రత్యేకించారు. గత ఏడాది బడ్జెటులో 19 లక్షల వరకు యివ్వబడింది. ఈమొత్తాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయము నుండేగాకుండా, కేంద్ర ప్రభుత్వం యిచ్చే గ్రాంట్లనుండిగూడ ఖర్చుపెట్టబడతాయి.

ఆంధ్రజిల్లాలలో వ్యవసాయాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం అత్యవసరంగా కలిపించ వలసిన నీటివసరులతో పోల్చిచూస్తే ఇరిగేషను అభివృద్ధికై బడ్జెటులో ప్రత్యేకించిన మొత్తం ఎంత స్వల్పమో బోధపడుతుంది. రాయలసీమ, విశాఖజిల్లాలలో కరువు యేదో ఒక రూపంలో ప్రతి సంవత్సరం రావడానికి కారణం అక్కడిభూమిసిస్సారమైనది గావడంవలన గాదు. తగిన నీటివసతులుంటే రాజనాలుపండే రతనాల భూములున్నాయి. రాయలసీమలో గండికోట, సంగమేశ్వరం బావినగడ్డ ప్రాజెక్టులు, నిర్మాణంజేస్తే పుష్కలంగా నీరు లభిస్తుంది. కాని యీ ముఖ్య ఇరిగేషను స్కీములను బుట్టలో పెట్టింది. సాగుచెరువులన్నిటిని బాగు చేయాల్సిన అవసరంవుంది. చిన్న చిన్న వాగుల నీరు వృధాపోకుండా అనేకమైనరుప్రాజెక్టుల నిర్మించాలి. ఈ విధంగా మేజరు, మైనరుప్రాజెక్టులను సత్వరంగా నిర్మించడానికి పూనుకున్నప్పుడే రాయలసీమ ప్రాంతాలనుండి కరువురాక్షసిని పారదోలగల్గుతాం. ముఖ్యమైన మేజరు మైనరు ప్రాజెక్టులపై ఎస్టిమేట్లుగూడ చాలవరకు తయారయ్యేవున్నాయి. కాని వాటిని కార్యాచరణలోకి గొనిరావడానికి డెల్లి నిరంకుశ ఉద్యోగులు డబ్బులేదనే సాకుతో నిరాకరిస్తూవచ్చారు. అదేవిధంగా మన మంత్రులు గూడ చేస్తూండడం ఆశ్చర్యంగా వుంది.

డెల్టా ప్రాంతాలలో మురుగు సౌకర్యాలు లేక ప్రతి సంవత్సరం అనేక వేల యెకరాలు ముంపుక్రింద నాశనమౌతున్నాయి. కొల్లేటిముంపు నివారణ స్కీమును అమలుపర్చమని రైతులు ఎంతోకాలం నుండి ఆందోళన చేస్తున్నారు. దాని ఫలితంగా కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో అనేకవేలఎకరాలకు ముంపుబాధతప్పుతుంది. కాని కాంగ్రెసు ప్రభుత్వం రెండు బడ్జెట్లలోను ఇందుకు ఏర్పాటులేదు. పెదలంక డ్రెయిన్‌కు మాత్రం యీ సంవత్సరం 3 లక్షలు ప్రత్యేకించారు. నిరుడు ప్రత్యేకించిన 5 లక్షలుగూడ ఖర్చుపెట్టలేదు. డ్రెడ్జర్లు లేవనే సాకుతో కాంక్షను అయినమొత్తానికి సరిపోయేపని చాల నెమ్మదిగా సాగుతోంది. ఇదే విధంగా రాంపేరు ముంపు నివారణ పనినిగూడ ప్రారంభించలేదు. ఇక బుడమేరు స్కీమును బుట్టదాఖలే చేసినట్లుంది. అదే విధంగా కానూరు స్కీమునుగూడ నెట్టివేసినట్లే వుంది. వీటన్నిటినిబట్టి యీ సంవత్సరం బడ్జెటులో ఇరిగేషనుక్రింద యేర్పాటు చేసిన మొత్తం నామమాత్రమైనదనే చెప్పాలి.

వ్యవసాయ డిపార్టుమెంటు క్రింద గత సంవత్సరం ఖర్చుపెట్టినంత గూడ యీఏడు ఖర్చు పెట్టడంలేదు. 1946-47 లో 1కోటి 69 లక్షలు ఖర్చుపెట్టబడింది కాని 47-48 లో 1కోటి 17 లక్షలే ప్రత్యేకించ బడ్డాయి. అంటే యీసంవత్సరం మంచి విత్తనాలు, ఎరువులు, సప్లయికి ప్రభుత్వం ఖర్చు తక్కువ పెడుతుం దన్నమాట.

తక్కువ కాలం పంటలు పండించడానికి గత సంవత్సరం బోనసుల క్రింద దాదాపు 48¾ లక్షలు ప్రత్యేకించారు. ఈ సంవత్సరం బోనసు విధానం రద్దు చేయడంతో అదికాస్తా యెగిరిపోయింది. ధాన్యం అమ్మినందుకు బోనసు లివ్వడం పొరపాటు. దానివలన ధాన్య సేకరణకే దెబ్బ తగులుతుంది. దొంగ వ్యాపారం హెచ్చుతుంది. కాని తుండు తుపాకి ఎగరగొట్టినట్లు పంటల అమ్మకానికి బోనసులుయివ్వడం మానడమేగాకుండా పంటలు అధికం పండించి, తక్కువ కాలం పంటలువేసి ఆహార కొరతను తొలగించిన వాళ్ళకు గూడ సహాయం చేయడం మానేస్తున్నారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి యిది చక్కని ఉదాహరణ.

కరువునివారణకు గత సం॥రం కోటి రూపాయలు ప్రత్యేకించారు. కాని యీ ఏడు నామమాత్రంగా 25 వేలు ఏర్పాటు చేసారు. కరువు ఇంకా తీవ్రంగా వున్న సంగతి అందరికి తెలిసిన విషయమే. అయినా కరువుబాధితుల సహాయార్థం తగిన యేర్పాట్లు లేకుండా వుండడం దూరదృష్టి అనిపించుకోదు. కరువుబాధితుల ప్రాణాలతో చెలగాటమే అవుతుంది

జీవితావసరవస్తువుల కరువు తొలగదు

అన్నివర్గాల ప్రజలు గుడ్డ వగైరా జీవితావసరవస్తువులకు యమయాతనలు పడుతున్నారు. కాని బడ్జెటులో జీవితావసరవస్తువుల కరువు తొలగించడానికి ఏర్పాట్లు ఏమీ లేవు.

గుడ్డకరువును తీర్చడానికి అద్దరో (...) ప్రభుత్వానికి ప్లానులేమి(?) ... నూతన బట్టలమిల్లులను (...)దుకు యిది వరలో తీసుకున్న అరిష్టదాయకమైన పంథానే కొనసాగిస్తారట. ప్రకాశంగారు రాష్ట్రవ్యాపితంగా ప్రజలెంత ఆందోళన గావించినా తన మంకుపట్టు విడువనంటున్నారు. అందుచేత బడ్జెటులో నూతన బట్టలమిల్లులను స్థాపించడానికి గాని, వున్న మిల్లులను ప్రభుత్వ యాజమాన్యంక్రింద నడపడానికిగాని ఏర్పాట్లు ఏమీలేవు. బట్టలకరువు, ప్రకాశంగారి మంకుపట్టు పుణ్యమా అంటూ, తీవ్రంగానే వుంటుందన్నమాట.

ఇతర జీవితావసరవస్తువుల కరువు తగ్గించడానికి, వస్తూత్పత్తికి ప్రయత్నమేమైనా చేయబడిందా అంటే ఏమీ లేదనే చెప్పాలి. పరిశ్రమలను అభివృద్ధి కానీయకుండా తొక్కిపట్టి వుంచడం, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పద్ధతి. దాన్ని యెదుర్కొని రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు గొనిపోవడానికి ప్రయత్నం చేయడం ప్రజామంత్రివర్గం ధర్మం. కాని, ప్రకాశం మంత్రివర్గం అదేమీ చేయడంలేదు. పరిశ్రమలు అభివృద్ధి అయితేనే మన వస్తువుల కరువు సమూలంగా పోతుంది. కాని ఈ యేటి బడ్జెటులోగూడ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోడానికి ఏర్పాటుఏమీ చేయలేదు 'ఇండస్ట్రియల్ ఫైనాన్సుకార్పొరేషను' అనేదాన్ని ఒకటి యేర్పరచదలచామని గత బడ్జెటు సమావేశంలో ప్రకాశంగారు శాసనసభలో ప్రకటించారు ఈ ఏడాది బడ్జెటులో దాన్ని స్థాపించేందుకు ప్రాథమిక పెట్టుబడిక్రింద 51 లక్షల రూపాయలు ప్రత్యేకించారు. ఈ కార్పొరేషను పారిశ్రామిక బ్యాంకుగా యిప్పటి పెట్టుబడిదారులకు వుపయోగపడుతుంది తప్ప రాష్ట్రాన్ని, పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోవడానికి ఏ మాత్రం వుపయోగపడదు. ఇనుమూ, బొగ్గు, బట్టలు వగైరా ముఖ్యపరిశ్రమలను జాతీయంచేసి ప్రభుత్వమే నడపాలి కార్మికులకు జీవనభృతులుకల్పిస్తూ కనీస వేతనాల చట్టాన్ని చేయాలి. అప్పుడే వస్తువుల కరువు తొలగుతుంది. కాని యీ పనులను నిర్వహించడానికి ప్రభుత్వము పూనుకోవడంలేదు.

ప్రజోపయోగకార్యాలను నిర్లక్ష్యం చేస్తున్నారు

విద్య, ఆరోగ్యం, రోడ్ల నిర్మాణాలు

హరిజనోద్ధరణ, (...) వగైరా ప్రజోప(కార్యాలకు) తగినే ఏర్పాట్లు (...)

విద్యావిషయం (...) ర్థులసంఖ్య పెరిగి(...) యాలు అభివృద్ధి (...) విద్యార్థులు యీసం(...) చేర్చుకోకుండా తిరిగి(...) స్కూలులో చేరిన విద్యా(ర్థులు) కూర్చోడానికి తగిన(...) గావిలేక, నివసించడా(నికి) గృహాలులేవు. (...) పలు కష్టాలు పడుతున్నా(రు) ప్రమాణం హెచ్చరి(...) చాలక ఉపాధ్యాయులు (...) లకు లోనయ్యారు. (...) బడ్జెటులో యీ కష్టాలను (తొలగించడానికి) తగిన ఏర్పాట్లు వుంటాయని (అనుకోవడం) సహజమే. కాని అదేమీ (లేదు). గత ఏడాదికంటెగూడ (...) తగ్గించ బడ్డాయి. (...) గ్రాంట్లు 28 లక్షలనుండి యీ(సంవత్సరం) 18 లక్షలకు తగ్గించారు. స్కాలర్‌షిప్పులకుమాత్రం 10 లక్ష(లు) బడింది. ప్రాథమిక విద్యకు (గత) సంవత్సరం 4 కోట్ల 47 (లక్షలు) ఖర్చుపెడితే యీ సంవత్సరం (...) 20 లక్షల మాత్రమే ప్రత్యేకించ(...) నిర్బంధ ప్రాథమిక విద్యను ప్ర(వేశపెట్టడా)నికి గత సంవత్సరం 46 (...) ప్రత్యేకించితే యీ సంవత్సరం (...) లక్షలు మాత్రమే. ప్రాథమిక (...) వుపాధ్యాయులు ఎయిడెడ్ (...) ఉపాధ్యాయులు జీతాలు పెం(చాలని) కనీస వేతనాలుగా నెలకు (...) ఏర్పర్చమని మొత్తుకుంటున్నా(రు) మంత్రివర్గానికి చీమకుట్టలేదు. (...)ముగా విద్యాసౌకర్యాల విషయ(ంలో) మార్పేమీలేకపోగా కొంత తగ్గింపు జరిగింది.

ఆరోగ్యవసతులు కల్పించ(డానికి) ఏర్పాట్లు మరీ ఘోరంగా వున్నా(యి) గత సంవత్సరం అంటువ్యాధుల (...) నివారణకొరకు 22¾ లక్షలు ప్రత్యేకించారు. ఈ సంవత్సరం అదిగూడ (...) రాష్ట్ర మొత్తంమీద అంటువ్యాధులు (విప)రీతంగా అలుముకుంటున్న విషయం గూడ కాంగ్రెసు మంత్రులు గమనించ(లేదని తోస్తు)న్నట్లుంది.

(మిగతా 8 వ పేజీలో)

1947-48 బడ్జెట్ అంచనా
(లక్షల రూపాయలలో)

	రివైజ్డు అంచనా 1946—47	బడ్జెట్ అంచనా 1947—48	(—) తగ్గు (+) హెచ్చు
రెవిన్యూ—			
మామూలు	51,71.52	48,24.88	—[illegible]
రెవెన్యూ రిజర్వుఫండునుంచి	8,26.00	1,49.00	—[illegible]
మొత్తం ఆదాయం	59,97.52	49,73.88	10,[illegible]
ఖర్చులు—			
రెవిన్యూ (1) యుద్ధానంతర ప్రణాళికల ఖర్చులుకాక, ప్రభుత్వవాణిజ్యసంస్థలుకాక	47,04.55	36,44.99	—10,[illegible]
(2) యుద్ధానంతర ప్రణాళికలకు	3,91.22	7,20.75	+[illegible]
(3) ప్రభుత్వవాణిజ్యసంస్థలకు	9,01.36	6,07.07	—[illegible]
మిగులు	.39	.57	+[illegible]

నిర్బంధయంత్రాన్ని బలపరిచారు

పన్నుల భారం తగ్గలేదు

(7 వ పేజీ తరువాయి)

గ్రామపునర్నిర్మాణం, హరిజనోద్ధ కార్యాలకు యీ సంవత్సరం ఏమీ కేటాయించలేదు. గత సంవత్సరం ందుకొరకు ప్రత్యేకించిన 4 కోట్లలో కోట్ల 50 లక్షలు ఖర్చు గాకుండా గిలిపోయివుంది. గాబట్టి యీ కార్యా అవసరం కనిపించలేదుగాబోలు మంత్రులకు. ఈనాడు హరిజను ప్రస్తుతమున్న వరకతూపాలను ంచి నివాసయోగ్యమైన యిండ్లు ంచడానికి యెంతేని డబ్బు అవ ం. ఒకప్రక్క యిండ్లు కట్టుకోడా అప్లికేషన్లు పెడితే నిరంకుశవుద్యో లు నిరాకరిస్తున్నారు. మరొకప్రక్క నిధి ఖర్చుకాలేదని, యింకా నిధి అనవసర మంటున్నారు. ఘోరం మరేమీలేదు. ప్రతి నివాసయోగ్యమైన ...

అయినా ప్రకాశం మంత్రివర్గం పోలీసు నిర్బంధ యంత్రాన్ని బలపర్చడానికి ప్రజలు రెక్కాన్నివోర్చి కడుతున్న శిస్తు డబ్బులను దుర్వ్యయం గావిస్తున్నది. ప్రజలకు కడుపునిండా కూడుపెట్టడానికి, వంటినిండా బట్టనివ్వడానికి, అంటు వ్యాధులనుండి రక్షించడానికి, చిన్నచిన్న ఉద్యోగులకు జీవనభృతులు యివ్వడానికి ప్రకాశంగారికి డబ్బు కనపడలేదు. ప్రజలపై హత్యాకాండ గావించడానికి నిర్బంధయంత్రాన్ని బలపర్చటకు డబ్బు లభిస్తుంది. కాంగ్రెసు మంత్రివర్గం ఇలాంటిప్రజావ్యతిరేక బడ్జెటును తయారు చేసినందులకు సిగ్గుతో తలవంచుకోవాలి.

పి. ఐ. డి. శాఖకు రెట్టింపుఖర్చు

గత సంవత్సరంకంటె పి. ఐ. డి. శాఖకు దాదాపు రెట్టింపుఖర్చు పెడతా రట. గత సంవత్సరం 5½ లక్షలు ...

...

లోకి వచ్చేదిగానట్లుగావుంది. ప్రస్తుతానికి మద్రాసులో కొన్ని బస్సులనుమాత్రం నడపడం. ఇతర ప్రాంతాలబస్సు, లారీ యజమానులతో సంప్రదింపులు సాగించడం మట్టుకు చేస్తారట.

ఈవిధంగా ప్రభుత్వం పన్నుల విధా ...

... బడ్జెటును తయారుచేయలేదు. ... ప్రకారంగా ప్రభుత్వోద్యోగుల ప్రభుత్వ యంత్రాన్ని సాగించడానికి తయారుచేసిన ... అంకెలకు కాంగ్రెసు మంత్రివర్గం ... వూపింది. ప్రభుత్వోద్యోగుల బడ్జెటుకు కాంగ్రెసుముద్ర వేయబడింది.

చరితనే మరిచావ, ఓ చిలుకా

శ్రీ గంజాం అనంత లక్ష్మణాచార్యులు

చరితనే మరిచావ ఓ చిలుకా

పంజరంబున నీవు - బంధింపబడిగూడ
నిక్కిరెక్కలు విప్పి - నీజాతివారిపై
ఉరుకుతావేలనే ఓ చిలుకా ?—ఇంతలో
చరితనే మరిచావ ఓ చిలుకా

యజమాని నీనోటికందించు గింజలే
బలమిచ్చునని మిడిసిపడి దూకుతావేల ?
విషపూత మాత్రలే ఓ చిలుకా....అవి నిన్నె
నాశనము చేస్తాయి ఓ చిలుకా

పంజరంబులోని బంగారుటూయలన్
ఊగుచును నీవారికున్న కష్టాలకై
పరితపించవదేల ఓ చిలుకా ?—యజమాని
వలలోను పడితివే ఓ చిలుకా

నీకున్న పౌరుషం - నీశక్తి యుక్తులు
బలపరచవే తల్లి—బంధనాల్ తెంచవే
నీవారమే మేము ఓ చిలుకా—మా యంత
నీకె బలమిస్తుంది ఓ చిలుకా

న్యాయంచూడండి

(శ్రీ) బి. మల్లిఖార్జునరావు

స్వీకారం

స్వరాజ్య గేయములు

సమ్మెల పణచేటందుకు సేనలు

కార్మిక వ్యతిరేక చట్టాలు చేయడానికి కేంద్ర ప్రభుత్వపు ఆతురత

(మా విలేఖరి)

న్యూ ఢిల్లీ, మార్చి 6

కాత్కాలిక ప్రభుత్వానికి, సమ్మెల్ని నిషేధిస్తూ చేసిన బిల్లుతో సంతృప్తి కలగలేదు. నిన్నను 'కార్మికవర్గాన్ని వ్యతిరేకించేందుకై మరో శాసనం తయారుచేశారు. 'సాయుధ సైన్యాల (అత్యవసర చర్యల) చట్టాన్ని' నిన్నను మూడు రీడింగులు పూర్తిచేశారు. ప్రభుత్వము దేశానికి అవసరమని తలచిన పరిశ్రమలలో సమ్మెవస్తే, దానిని విచ్ఛిన్నం చేయడానికి దొంగ కూలీల స్థానే సైనికులను ఉపయోగించేటందుకు ఈ చట్టం హక్కునిస్తుంది.

అటువంటి భయంకర చట్టాన్ని ప్రజాభిప్రాయానికి పంపనిదే ప్యాస్‌చేయరాదని మణిబెన్‌కారా, ఎన్. ఎమ్. జోషీగార్లు వ్యతిరేకించారు. సైన్యాలు దేశరక్షణ కోసమే వుండాలిగాని, దొంగ కూలీలుగా పనిచేయడానికి కాదనివారు వాదించారు.

ఈ చట్టం అవసరం ఏముంది?

... తూంది ఈపద్ధతిచూస్తే ప్రజాభిమానంతో పరిపాలనసాగించలేమనివిపరీతాధికారాల కోసం ఎగబడుతున్నట్లు కనబడుతూంది. యుద్ధం ముగిసింది. దేశరక్షణ చట్టంలోని నిబంధనలన్నీ ప్రభుత్వానికి ఇంకా కావాలా ? యుద్ధానికి పూర్వం 1939 లో సంఘానికి లేని ప్రమాదం 1947 లో కొత్తగా ఏం వచ్చింది. యుద్ధానంతరం వచ్చిన అసంతృప్తివున్న దంటారా ? తెలివైన ప్రభుత్వం ప్రజలను శాంతపరచాలిగాని. రెచ్చగొట్టకూడదు. మీరు చేస్తూన్న పనులు ప్రజలను శాంతపరచలేవు. అణచివేయనూలేవు. కేవలం అధికారవర్గంయొక్క సహాయంతోనే పరిపాలనచేసే ప్రభుత్వం ఇటువంటి శాసనాలు చేసిందంటే అర్థం వుంది. ప్రజా ప్రభుత్వం ఈ తీవ్ర చర్యలను ఎందుకు తీసుకోవాలో అర్థంకాదు. మీరిది సంధియుగం అనివేయవచ్చును. కాని సంధియుగంలో నిర్బంధచర్యలు, ...

... చేర్పి. ఈ రెండవ సవరణను ప్రభుత్వం అంగీకరించింది. అంటే ప్రభుత్వం ఈ ప్రకటనకు ప్రతినెలా కొత్తప్రాణంపోస్తూ సైనిక ప్రయోగాన్ని యెంతకాలమైనా సాగించవచ్చునన్నమాట.

... అసమ్మతి తెలిపేందుకై అఖిల భారత ట్రేడుయూనియను కాంగ్రెసు ఆ తేదీని నిర్ణయించింది.) అమలులోకి తేవడానికి ఆలోచిస్తున్నట్లు తోస్తూంది.

పేద కుటుంబ నిర్వహణే స్త్రీలకు దుర్భరమౌతూంది

కాంగ్రెస్ మంత్రివర్గం ఏంచేస్తున్నట్లు?

పొయ్యి వెలిగించుకునేందుకు అగ్గిపుల్ల పుట్టదు!
కూరలోకి వేరుశనగ నూనె కరువు!
కొబ్బరి నూనె లేక తల భారం!
పొట్టనిండా తినడానికి బియ్యం చాలవు!
వంటినిండా కట్టడానికి బట్ట చాలదు!

ఆరు సంవత్సరాల యుద్ధకాలంలో ప్రజలు అనేక బాధలకు గురి అయ్యారు. అందులో స్త్రీలు అనేక అవమానాల ...

ఇప్పటికప్పుడే కాంగ్రెస్‌మంత్రివర్గం అధికారంలోకొచ్చి ఒక సంవత్సరము కావస్తోంది. కాని స్త్రీలను నిత్యమూ ...

అన్ని పార్టీలు కలసి ఆర్థికహక్కులు సాధించాలి

మంత్రివర్గం రైతులకు తోడ్పడేలా చూడాలి

అనుమర్లపూడి సీతారామయ్య

యుద్ధం అయిపోయింది. రైతు అనుభవించవలసిన వస్తువులు దొరుకుతాయనుకున్నారు. పండించే సరుకుకు సరైన ధరలు గిట్టుబాటు అవుతాయని ఆశించారు. కాని కేవలం వ్యతిరేకంగా జరిగింది. వానాటికి ధరలు విపరీతదశకు పోయినవి. జీవితావసర వస్తువులు కూడా మాయమైనవి. కంట్రోలు కాగితం మీదనే వుండిపోయింది. కాని అమలు జరగటంలేదు. కొబ్బరిమానె దొరికితే స్వర్గంగాన్నది. అనుమలు కామజిల్లో వున్న పరిస్థితులు అనుభవపూర్వకంగా చూదాం. రైతు పండించినవాటిలో పొగాకు, పూగాకు, పత్తి, చెరుకు, ధాన్యం, తొవ్వ మొదలైనవాటికి సక్రమమైన ధరలు లేవు. ధాన్యం విషయంలో అన్యాయం జరిగిందనక తీరదు. గత సంవత్సరం బోనసు యిచ్చారనే పేరు మాత్రం వుంది. అనుభవంలో చూస్తే సామాన్య రైతు లాభం పొందలేదు.

సత్యాన్ని మరుగుపర్చ జూచారు కాని ఫలించలేదు. గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, పామిరెడ్డి సుబ్బారావురెడ్డి, రంగాగార్లు కూడా జమీందారుది అన్యాయమని, బిల్లులు రైతులను కోర్టుల కెక్కించినవనే విషయాన్ని వెలిబుచ్చారు. ఈ మాదిరిగానే నూజవీడు తాలూకా బొమ్ములూరు, వెంకటాపురం, మెట్లపల్లి అడవులు, మునగాల, తిరువూరు తాలూకా జమీందారులు, చెర్వుకొమ్ము పాలెం, పెద్దవరం గ్రామాలలో ముఖ్యంగా జమీందారులు, దురాగతాలు చేస్తున్నారు.

జమీందారీవిధానం రద్దు చట్టం చేయకుండా కండ్లనీరు తుడిచినట్లు ఉష్కటీర్మానం ఒకటి చేశారు. రద్దుకు మరొక సువ్వంతిరంగదుస్తుంది. పెట్టిన ల్యాండ్ రెవిన్యూ ఏ జమీందార్ల హక్కులకు ఏవిధమైననష్టం కలిగించదు. చెరువులు అడవులు స్వంత కమతాలు బంజర్లు, వారి చేతులలో వుంటాయి. పైగా శిస్తు...

[...]

వేశారు; అంతే చావుకబురు చల్లగా చెబుతున్నారు. ఈనాందారులను విడిచి పెట్టారు. రైతాంగంలో స్పష్టమైన అభి...

ఈ విషయాలమీద రైతాంగమంతా కదలాలి. డెల్టాలో ముఖ్యవంతఅయిన...

...ఆర్థికకోర్కెలతో కలసి పనిచేయవలసిన అవసరాన్ని కలగచేయండి. లేకపోతే "నేతి బీరకాయల" లాంటి శాసనాలు తయారవుతున్నాయి.

రివైజుడు స్కేల్సు ప్రకటనలోని ఆంతర్యం

ఉపాధ్యాయులను విభజించి వేరుచేయడానికి పన్నాగం

సమాజానికి కావలసిన విజ్ఞాన వికాసాలను సమకూర్చి కావి భారత పౌరులను తయారుచేయగల అవకాశం ఈనాడు ఉపాధ్యాయుల కెంతేనివుంది.

అద్వయిజర్లప్రభుత్వ హయాంలో 418 జి. ఓ. అమలుజరుపబడింది. ఈ జి. ఓ. ప్రకారం ఉపాధ్యాయులు జిల్లా, రాష్ట్ర సంఘాలు పెట్టుకోరాదని నిషేధం వుంది. ఇట్టి నిషేధాన్ని తీసివేయవలసిందని, ఉపా...

...చెప్పుకు లెక్కలేని షరతులు పెట్టి బహుకొద్ది మందికి మాత్రమే యిచ్చేమార్గము కని పెట్టారు.

హెడ్ మాస్టర్లకు 5-0-0 లు అయినా...

[...]

(ఒక ఉపాధ్యాయుడు)

వలసదేశాలను శాశ్వత దాస్యంలో ఉంచడానికి సామ్రాజ్యవాదుల కుట్రలు

సోవియట్ వ్యతిరేక యుద్ధానికి వీటిని వేదికలు చేయ ప్రయత్నాలు

సామ్రాజ్య దేశాల కమ్యూనిస్టు మహాసభలో ముఖ్య తీర్మానం

బ్రిటిష్ సామ్రాజ్యదేశాల్లోని ఇంచుమించు అన్ని కమ్యూనిస్టుపార్టీ సభ్యుల తరఫున 250 మంది ప్రతినిధులు ఫిబ్రవరి 26 నుండి లండనులో సమావేశంజరిపారు. ఈ మహాసభ ఈనెల 3 వ తేదీని (సోమవారం) ముగిసింది. చివరిరోజున ప్రధాన తీర్మానాన్ని ప్రకటించారు. దానిసారాంశం క్రిందివిస్తున్నాం.

[...]

ప్రపంచాధిపత్యంకోసం అమెరికా ప్రాకులాట

భారత స్వాతంత్ర్యోద్యమం అజేయము

లేబరు ప్రభుత్వ విధానం

ఎన్నికల ప్రణాళికకు భంగం

ప్రజాపోరాటాలను అణచుటకు ఇండియాలో కుట్రలు

ఇండియాపై తీర్మానం

భారత కమ్యూనిస్టులపై నిర్బంధవిధాన ఖండన

నెహ్రూ సమర్థత : బలహీనత

మద్రాసు మంత్రివర్గ సంక్షోభం

జాతిద్వేషాలు రెచ్చగొడుతున్నారు ప్రజావసరాలపై ఎవరికీ దృష్టి లేదు

(మా రాజకీయ విలేఖరి)

మద్రాసు, మార్చి 4


కాంగ్రెసు శాసన సభ్యులలో అధిక సంఖ్యాకులు విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించి ఏదో ఒక సాకుతో దానిని విరమింపచేసి ప్రకాశంగారు ప్రధాని పదవికి అంటిపెట్టుకుని ఉండటంవల్ల పరిస్థితులు విషమించాయి.

[...]

(8) కాంగ్రెసు నాయకుల... వద్దకు రాయబారులను పంపడం... యున్నం. కొండా వెంకటప్పయ్య గార్లు ఇప్పటికే ఢిల్లీ చేరారు. ...కాలప్పన్ ఈరోజు పోతున్నారు. ...గారి ప్రత్యర్థులు కూడా ఢిల్లీ ప్రయాణం తున్నారు.

[...]

సామ్రాజ్యవాదానికి ప్రకాశంగారి ముడుపు



బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ కుటిలనీతి

కామన్సుసభలో భారతసమస్య చర్చ

(1 వ పేజీ తరువాయి)

భావాలనే ఇన్నాళ్ళనుండీ ఆయన వునరుద్ఘా టిస్తున్నారు.

"చర్చిల్‌కు భారతదేశ వ్యవహారాలపైనే విశ్వాసంలేదు. ఏదో విధిలేక కాలగతిని మతాంతర్యాలను మార్చలేకున్నాడు. కాని వెనుకటి బ్రిటిష్ తత్వంలన్నీ తప్పవే అయన భావన. ఫోపి బ్రిటిష్‌రాజ్యాన్ని పూర్వంలాగే పిల్చాలన్నానుపే చెప్పరు.

పాతరోజులు పోయాయి

"ఆ రోజులు గతించాయి. వయోజన వోటింగు హక్కుపై భారత ప్రతినిధులు ఎన్నుకోబడలేదని చర్చిల్ అంటున్నారు. కాని అప్పుడు వయోజన వోటింగు హక్కు లేదు.

"పైప్రాయిని పూర్వుమంటే ఎందుకో చెప్పాలని చర్చిల్ అంటున్నాడు. ఎంద రెందరో విశేషరాయబారులేమారారు. అవన్ని టికీ ఎన్నడూ కారణాలుచెప్పే అలవాటు లేదు.

"సివిల్‌ఉద్యోగులను ఎక్కువచేసి పాలన యంత్రాన్ని దృఢతరంచేయలేదని ప్రతిపక్షం వాదన. అలాంటిది సాధ్యంకాదని, చాలవరకు తాత్కాలిక ప్రభుత్వమే అన్ని కాఖలను పాలిస్తున్నదనే కెలిసే మేమూవని చేయలేదు.

"మనం భారతీయుల ద్వారానే పాలించాలి. 93 సెక్షన్‌తో రాజ్యం చేయడం సాధ్యంకాదు. భారత రాజకీయ పక్షాలకు విరుద్ధంగా నడిచేస్తే ఏమీ ప్రయోజనంలేదు.

"భారత ప్రజలకు ఈ విషయాల్లో అపకృ లేదనడం నిజమే. కాని ప్రజలందరిలో జాతీయ భావం ప్రజ్వరిల్లుతున్నది. ఏమైనా మనం విద్యావంతులైన వర్గం ద్వారా నే పాలనను నిర్వహించాలిగదా.

ఇన్నాళ్ళూ వున్న సమస్యలను ఈరోజూ తీర్చలేము

"గెడి పరిస్థితి తప్పదని మాకు సలహా యిచ్చిన వ్యక్తులకున్నప్పమాట వాస్తవమే. కాని అంతవరకు కేంద్రంలో అధికార మివ్వ నంతవల్ల రాజకీయపక్షాలు ప్రతిపక్షంలో ఉండి అబాధ్యతగా ప్రవర్తించాయి. అందుకనే వారికి బాధ్యత నిచ్చాము.

"మూడేండ్ల బ్రిటిష్ పాలన తర్వాతకూడ నిమ్నజాతుల స్థితి అలాగే ఉంది. మనమేమి చాలా అభివృద్ధి చేయలేకపోయాం. అందుకు కారణాలేమిటనేది వసూలు వివాదం. ఆ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం కల్పించుకోలేదు. విదేశీపాలన ఈ సమస్యలను తీర్చలేదు. పరిశ్రమలపాలు, వ్యవసాయాలు, పరోధాలు భారత ఆర్థికవిధానంలో ఉన్నాయి. మన వసిపాలక కాలంలోనూ ఇవన్నీ అలాగేవున్నాయి.

"ఇన్నాళ్ళూ పేరిన ఇలాగేఉంచి, ఇప్పుడు వీనిని పరిష్కరించినిగాని, మనం వెళ్ళితో

గూడదంటున్నారు. అదే నిజమయితే ఎప్పుడో వీనిని బ్రిటిష్ ప్రభుత్వం పరిష్కరించి ఉండవలసింది.

నిప్పులు క్రక్కుతున్న భారతదేశం

"సివిల్ సర్వీస్ ఉద్యోగులకు నష్టం కాకుండా మేము చూస్తాము. కాని ఈఉద్యోగుల వంగతిని కన్సర్వేటివ్‌లు కేవలం కాలహరణకే తీసుకువస్తున్నారు. అన్ని పార్టీలు ఏకమై, రాజ్యాంగశాసనాన్ని పూర్తిగా నిర్మించి దానిని అందరూ అంగీకరించేవరకు ఆగమంటున్నారు.

"భారతదేశ విషయం ప్రమాదకరమని మాకు హెచ్చరిక వచ్చింది. అలస్యం చేయడం చాల ప్రమాదకరం. మేము పదవీస్వీకారం చేసినప్పుడు భారతదేశం శాంతంగా లేదు. ఆ దేశం మండలు విరజిమ్ముతున్న అగ్నిపర్వతంలాఉంది. దీనిని చల్లబరచేందుకు బ్రిటిష్ రాయబారవర్గం చాలవరకు పనిచేసింది.

"కర్జన్ తర్వాత 30 ఏళ్ళలోను భారతీయుల్లో విరాళ తిస్పృహలు వ్యాపించాయి. రాజకీయ సంస్కరణలు, పాలన వ్యవహారాలకు అనుగుణంగా ముందుకు సాగలేదు.

"ఇప్పుడు భారతీయులకు బాధ్యత అప్పగించవలసిన సమయంవచ్చింది. మనం పాయ పడవచ్చు (అంటే పెనకటిపెత్తనం వహించవచ్చునేగదా–సం) కాని బాధ్యతను మనంవహించలేము. ఈరోజు ఇక్కడ చర్చ జరుగుతుండగా అక్కడ మతకలహాలు జరుగుతున్నవి. ఇలాంటప్పుడు ఈ సభలో విభేదాలు లేకుండా భారతదేశానికి ఏకం కమ్మని, వారిబాధ్యతను వారిని వహించమని సందేశం పంపించవలసింది. కొత్త పైపాయి తన కార్యక్రమమునిర్వర్తించుగాక అని మనం ఆశీర్వదించి పంపాలి"

తర్వాత వోటింగులో కన్సర్వేటివ్‌ల సవరణ 337–185 వోట్లతో ఓడిపోయి, ప్రభుత్వ తీర్మానం నెగ్గింది.

కన్సర్వేటివ్‌లకు ఎక్కువవోట్లు

ఈసారిచర్చలో, సామాన్యంగా కన్సర్వేటివ్‌లకువచ్చేంతకన్నా ఎక్కువవోట్లువచ్చాయి. ప్రభుత్వానికికూడ ముందటికన్నా 60 వోట్లు ఎక్కువ వచ్చాయి. ఉల ప్రదర్శనానికి రెండు పార్టీలూ పూర్తిగా సన్నద్ధమయ్యాయి. ఇంతకుముందెప్పుడో భారతసమస్య చర్చలో ఇంతమంది సభ్యులు వోటింగుకు హాజరయ్యేవారుకాదు. లిబరల్‌పార్టీ ప్రభుత్వంతోనే వోటు చేసింది.

విప్లవ విఘాతానికి ఈ యెత్తులు

ఈసారి చర్చలో ప్రభుత్వ పక్షులుఅతి స్పష్టంగా ఒక విషయం అంగీకరించారు. భారతదేశంలో విప్లవ పరిస్థితులు తీవ్రమయ్యాయి. భారత ప్రజానీకం పొగలు చిమ్ముతున్న అగ్నిపర్వత శిఖరంలా ఉంది. ఒక్కమాటు ప్రజానీకం జులకొట్టి లేచిందా, ఇక బ్రిటిషు పెట్టుబడి, పెత్తనం మొదలంత కుదుచుకొని పొయ్యేదాకా ఆగదు. అందు కోసమని ఏదోవిధంగా రాజీ చేసుకొనేట్టయితే అధికారం అప్పగిస్తామని చెప్పినట్టయితే ఈ విప్లవస్థితిని ఆపగల్గుతాం. కాని మొండిగా కూచుంటే నామరూపాలులేకుండా నశించవలసి వస్తుంది. ఇదీ ప్రభుత్వ వాదం.

కాబట్టి అధికారం ఇస్తున్నామని బ్రిటిష్ ప్రణాళికవలలో భారత పార్టీలను పడవేసే వరకు జాగ్రత్తగావుండాలి. చీలించిపాలించే విధానాన్నిమాత్రం చాకచక్యంగా ప్రయోగించాలి. అందుకనే అట్లీ ప్రకటనలో అస్పష్టంగా కేంద్రానికో, లేక రాష్ట్రాలకో, లేక మరొక విధంగా న్యాయమనుకున్న పద్ధతిలోగా అధికారం అప్పగిస్తామన్నాడు.

ఇలా ఎత్తుగడ తలయిమార్చడం అత్యవసరమని, ఈ పద్ధతిలోనే భారతదేశ ఆర్థిక పారిశ్రామిక వ్యవస్థపై బ్రిటిష్ పెట్టుబడి ఉచ్చులాడును బిగించ పీలున్నదని మాత్రమే అనేక ఆదర్శాలు, ఆశయాలు, రాజనీతులు, ఇమిడివున్న మాటలతో బ్రిటిష్ లేబరు ప్రభుత్వం తన అంతర్యాన్ని ప్రకటించింది.

భారత రాజకీయ పక్షాలను ఐక్యమై తమ క్రిందికి రమ్మనే వారు కోరుతున్నది. అందుకనే కాంగ్రెసుకు, లీగుకుకూడా ఆశలు కొల్పుతున్నారు కాని అసలు అధికారం వదలడానికి మాత్రం వారు సిద్ధంగా లేరు. "బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించండి. లేదా భారతదేశం ముక్కలుచేస్తాం" ఇదే లేబరు ప్రభుత్వం వినిపించిన సందేశం.

అల్యూమినియం పాత్రలు

ప్రభుత్వ హెచ్చరిక

మద్రాసు, మార్చి 8

విమానాల నిర్మాణంలో ఉపయోగించిన అల్యూమినియంతో తయారు చేసిన పాత్రలతో వంటకాలు తయారుచేయడం ప్రమాదకరమని మద్రాసు ప్రభుత్వం ప్రజలను హెచ్చరిస్తూ ఒక ప్రకటన చేసింది.

విమానాల నిర్మాణానికై ఉపయోగించిన అల్యూమినియంలో శరీరారోగ్యానికి భంగకరమైన కొన్ని వస్తువులున్నాయిగనక దీనితో తయారుచేసిన పాత్రలను వంటలకుపయోగించకూడదని ప్రకటించారు.

పండితులకు అన్యాయం

(10 వ పేజీ తరువాయి)

పెన్సుతో రు. 30-45 లు ముట్టునవియ్యూ, హైయర్ ఎలిమెంటరీ గ్రేడువారు సెకండరీ గ్రేడు పరీక్షకుపోవుటకు అవకాశమున్నదనియూ. సెకండరీగ్రేడు టీచర్లు జూనియర్ ఇన్‌స్పెక్టర్లుగా తీసుకొనుటకు అవకాశం కల్పించితిమనియు చూపు ఆశలు ఈ ప్రకటనలో వున్నాయి.

కాని ఈ ఆశలపై ఆధారపడడం కేవలం గాలిలో మేడలు కట్టడమేనవిపిస్తుంది. యెందుచేతనంటే హైయర్ గ్రేడు టీచర్లు ఎలిజిబిలిటీ సంపాదించి సెకండరీ గ్రేడు పరీక్ష కావాలి తరువాత జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరుగా తీసుకోబడుతారట. అయితే రాష్ట్రం మొత్తంమీద ప్రభుత్వం ఎంతమంది సెకండరీగ్రేడు టీచర్లను ప్రతి సంవత్సరం జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లుగా తీసుకుంటుంది? ఇది కేవలం ఉపాధ్యాయులను వుసిగొల్పి మభ్యపెట్టడానికి ప్రభుత్వం వేసిన యెత్తు.

ప్రభుత్వం ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులకు – లోకల్‌బోర్డ్సు ఉపాధ్యాయులకు మధ్య, హైయర్‌గ్రేడ్ – సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల మధ్య లేనిపోని తారతమ్యాలు సృష్టించి వారిలో చీలికలు కలుగజేయడమే ఫిబ్రవరి 18 ప్రభుత్వ ప్రకటనయొక్క ఉద్దేశ్యమని తేలిపోతూంది.

పండితులకు మేలు జరిగిందా?

18 వ తేదీ ప్రకటనలో పండితులకేదో మహోపకారం జరిగినట్టుగా వుదహరించబడింది. "రు 70-5-150 ల వరకు మొదటి గ్రేడు పండిత వుపాధ్యాయులకు పెంచినామని" వుంది. ఈ మొదటిగ్రేడు పండితులెందరున్నారు? అనే విషయం తెలుసుకోవడం అవసరం. రాష్ట్రం మొత్తంమీద 1200 మంది పండితులు ఉన్నారు. వీరిలో ఒక్క 60 మంది మాత్రమే ఈ మొదటిగ్రేడు క్రిందకు వస్తారు. అంటే మిగిలిన 1150 మంది పండితులకు ఈ గ్రేడు వర్తించదన్నమాట

ఇక రెండోగ్రేడు పండితులకు ప్రభుత్వం వారు చేసిన మేలు ఏమిటి? 45-3-60, 2-90 వరకు ఇవ్వబడుతుందని ప్రకటించారు. అదికూడా సెకండరీస్కూళ్ళ పండితులకు, మ్యునిషీలకు వర్తించదట.

1935 లోకలుబోర్డు మునిసిపాలిటీలలో పండితులకు 45-75 గ్రేడులు మాత్రమే ఇవ్వబడినవి. దీనినిబట్టి పండితులకు సహాయము చేసినామని ప్రభుత్వం తలిస్తే అది కేవలం ఆత్మసంతృప్తికొరకనే అనుకోవాలి.

పండితులకు జరిగిన మరో అన్యాయం

కాంగ్రెసువాదులు యితర దేశభక్తులు పాశ్చాత్యభాషకు ప్రాధాన్యత తగ్గించి ఆ స్థానంలో దేశీయభాషలను అభివృద్ధి చేయాలని పదేపదే చెపుతున్నారు. ఇప్పటికి 80 సంవత్సరములనుండి పాఠశాలలలోను కళాశాలలలోను పండితులు సంస్కృతాంధ్రాది దేశభాషలను బోధిస్తున్నారు.

కాని ప్రస్తుతం కాంగ్రెసు ప్రభుత్వం యస్. యస్. యల్. సి. డిగ్రీవున్న పండితుల కొద్దిమందినిమాత్రం మొదటిగ్రేడులో చేర్చి డిగ్రీలేదనే నెపంతో మిగతా, 1150 మందికి అన్యాయం చేయడం విరజించినపక్షపాతము చూపడమన్నమాట.

తల్లిదండ్రులకు విజ్ఞప్తి

కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకుకూడా మేలు జరుగుతుందని ఉపాధ్యాయులు ఆశించారు. కాని కొత్తగా ప్రకటించబడిన రివైజుడు స్కేల్సు ప్రకటనతో ఆ యాశలన్నీ యెగిరిపోయాయి.

ప్రభుత్వం ఉపాధ్యాయుల కనీస వేతనం రు 50 లకు పెంచ నిరాకరించింది. అందుచేత ఉపాధ్యాయు లనేకులు ఇతర ట్యూషను వగైరా చెప్పుకోవలసిన అవసరం యేర్పడింది. పాఠశాలలోని బాలబాలికల విద్యయెడ నిర్లక్ష్యం చూపబడుతూంది. అంటే మన విద్యావిధానం ఆరంభంలోనే పూర్తిగా దెబ్బతింటూంది.

బాలబాలికల తల్లిదండ్రులు ప్రస్తుత రివైజుడు స్కేల్సువల్ల కలిగిన, కలుగనున్న ప్రమాదాన్ని తెలుసుకోవాలి. పాఠశాలలోని బిడ్డలకు సరైన విద్య నేర్పబడాలంటే ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలని వారూ ఆందోళన చేయాలి. ఉపాధ్యాయుల యొక్క న్యాయమగు కోర్కెలనుబలపరుస్తూ వారి పోరాటాలకు అండగా నిలబడాలి.

వెంటనే పేకమిషన్ తీర్పు ప్రకటించాలి

జెడ్గికం ఉపన్యాసం

ఝాన్సీ, మా...

జి. ఐ. పి. రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ వార్షికసభలో అధ్యక్షుడు ఆర్. ...కర్ (కాంగ్రెసు) ఈ విధంగా చెప్పారు.

"రైల్వేకార్మికుల కోరికలను ... రిస్తూ పేకాల కమీషన్‌యొక్క ... త్వరలో ప్రకటించకపోతే భారత... మొత్తంమీద రైల్వేసమ్మె తప్పదు. ... కుల హామీలు, వాగ్దానాలు తియ్యటిమాటలు ... తృప్తిపడేరోజులు పోయినాయి.తమజీవి... మలవంతంచేసే కార్యక్రమన వారికి...

అఖిలభారత రైల్వే ఫెడరేషన్ ఎన్. ఆర్. యూనియనును తమ సంస్థనుండి ... గించటము అందిస్తూ సభలో తీర్మానించారు.

ఆఫీసరు దుర్న్యాయం పై కార్మికుల సమ్మె

కలకత్తా, మార్చి 8

సియాల్దా స్టేషనులో ఒక ఆఫీసరు కార్మికులపై చేసిన దౌర్జన్యాలకు నిరసనగా నిరసన తెలుపుతూ కార్మికులు నేడు సమ్మె ప్రారంభించారు. వారు చేసిన ప్రదర్శనాలవలన ట్రెయిన్ల రాకపోకలు 50 నిమిషాలు నిలిచిపోయినాయి. తర్వాత రైల్వేఅధికారుల హామీమీద కార్మికులు తిరిగి పనులకు వెళ్ళారు.

కలకత్తాలో వేలకొలది కార్మికుల సమ్మెలు

కలకత్తా, మార్చి 8

కలకత్తా పోర్టుట్రస్టు కార్మికులు 20 వేలమంది సమ్మెప్రారంభించి నెలదినాలయింది. అధికజీతాలు కావాలనీ, బోనసు లివ్వాలనీ, కార్మికులను పనులనుండి తొలగించడం నిలపాలనీ, సెలవులు ఎక్కువ చేయాలనీ, పెన్షన్ యివ్వాలనీ, ఇంటి అదెభత్యం ఇవ్వాలనీ వారు కోరుతున్నారు. ఈ విషయంలో కలుగచేసుకొని కార్మికులకు న్యాయం కల్గించమని కేంద్రప్రభుత్వాన్ని అడిగేటందుకై రేపు కార్మిక ప్రతినిధులు ఢిల్లీ చేరుతున్నారు.

ఇప్పటికే 6 వేలమంది ట్రాంవే కార్మికులు 8 వేలమంది సమ్మెచేస్తున్నారు.

Edited, Printed & Published by Katragadda Rajagopalrao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE